Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 160
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
మంగళవారం 19, డిసెంబర్-2023

## తెలంగాణ నుంచి పోటీకి సోనియాకు ఆహ్వానం



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# తెలంగాణలో జూడాల సమ్మె పిలుపు

- నేటినుంచి సమ్మె చేస్తామని ప్రకటన
- మూడు నెలలుగా స్టైఫండ్ ఇవ్వడం లేదని ఆరోపణ



**హైదరాబాద్,డిసెంబర్18 :** తెలంగాణలో జూనియర్ డాక్టర్లు సమ్మెకు పిలుపునిచ్చారు. గత 3 నెలలుగా స్టైఫండ్ ఇవ్వకపోవడంతో 19 మంగళవారం నుంచి విధులకు హాజరు కాబోమని ప్రకటించారు. ఈ మేరకు నిరవధిక సమ్మెకు ఉపక్రమిస్తున్నట్లు వైద్య విద్య డైరెక్టర్ కు నోటీసులిచ్చారు. హౌస్ సర్జన్లు, జూనియర్ వైద్యులు, ఎస్ఆర్ లు ఇలా దాదాపు 10వేల మంది వైద్య విద్యార్థులున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇంటర్న్ షిప్ చేస్తున్న హౌస్ సర్జన్లు సుమారు 2,500 మంది, దాదాపు 4 వేల మంది పీజీ స్పెషాలిటీ వైద్య విద్యార్థులు(జూనియర్ డాక్టర్లు), మరో 2 వేల మంది సీనియర్ రెసిడెంట్లు, 1,500 మంది వరకూ సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులు ఉన్నారు. కాగా, హౌస్ సర్జన్లకు నెలకు రూ.26 వేలు, పీజీ స్పెషాలిటీ వారికితొలి ఏడాది రూ.58 వేలు, రెండో ఏడాది రూ.61 వేలు, మూడో ఏడాది రూ.65 వేలు, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు రూ.92 వేల నుంచి రూ.లక్ష వరకూ ప్రభుత్వం స్టైఫండ్ రూపంలో చెల్లిస్తోంది. అయితే, గత 3 నెలలుగా స్టైఫండ్ బకాయిలు చెల్లించలేదని, దీని వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జూనియర్ వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు జూడాల సంఘం మిగతా 3లో..

# ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం



- ప్రజలు ఆశించిన మేరకు నడుచుకుంటాం
- ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,డిసెంబర్18 :** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని అన్నారు. ప్రతి అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్, రోడ్లు భవనాలు, డబల్ బెడ్ రూమ్, వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలుపాలన్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, మిగతా 3లో..


# భారీ ఉగ్రకుట్ర భగ్నం చేసిన ఎన్ఐఎ

- ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న 8మంది ఏజెంట్ల అరెస్ట్
- దేశవ్యాప్తంగా పలుచోట్ల దాడులు చేసిన ఎన్ఐఎ




**న్యూఢిల్లీ,డిసెంబర్18 :** జాతీయ దర్యాప్తు సంస్థ భారీ ఉగ్ర కుట్రను భగ్నం చేసింది. ఈ వ్యవహారంలో ఇస్లామిక్ స్టేట్ తో సంబంధం ఉన్న మొత్తం ఎనిమిది మంది ఏజెంట్లను అరెస్టు చేసింది. గత వారం ఎన్ఐఏ మహారాష్ట్రలోని 40 చోట్ల దాడులు చేసి, 15 మంది అనుమానితులను అరెస్టు చేసింది. ఎన్ఐఏ అధికారులు మహారాష్ట్ర, ఢిల్లీ, ఝా ర్ఖండ్, కర్ణాటక రాష్ట్రాల్లోని 19 ప్రదేశాల్లో దాడులు చేపట్టారు. వీరంతా ఐసిస్ బళ్లారి మాడ్యుల్ కు చెందినట్లు ఎన్ఐఏ గుర్తించింది. వారి వద్ద నుంచి పేలుడు పదార్థాల నిల్వలు, మారణాయుధాలు, నగదు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. మిగతా 3లో..


# నిజామాబాద్ జిల్లాలో దారుణం ఓకే కుటుంబంలో ఆరుగురి దారుణహత్య




- వారం రోజులుగా హత్యలు చేసిన దుర్మార్గుడు
- స్నేహితుడి కుటుంబాన్ని పొట్టన పెట్టుకున్న దుర్మార్గుడు

**నిజామాబాద్,డిసెంబర్18 :** నిజామాబాద్ జిల్లాలో ఓ కుటుంబంలో ఒక్కొక్కరుగా ఆరుగురు హత్యకు గురికావడం కలకలం రేపుతోంది. స్నేహితుడని నమ్మితే ఏకంగా ఆ ఫ్రెండ్ కుటుంబాన్నే అంతం చేశాడు. పైగా పగ, ప్రతీకారం లాంటివి కూడా లేవు. కానీ వారం రోజులపాటు స్నేహితుడి కుటుంబాన్ని ఓ నర హంతకుడు పొట్టన పెట్టుకున్నాడని తెలిసి జిల్లా వాసులతో పాటు తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. వరుస డెడ్ బాడీలు దొరకడంతో పోలీసులకు సైతం ఏం జరుగుతుందో మొదట అర్థం కాలేదు. స్నేహితుడు కుటుంబాన్ని ఓ వ్యక్తి దారుణంగా హతమార్చాడని, అది కూడా ఆస్తి కోసం ఈ దారుణానికి పాల్పడ్డాడని తెలిసి పోలీసులే షాకయ్యారు. నిందితుడు మొదటగా తన స్నేహితుడ్ని హత్య చేశాడు. ఆపై ఆయన భార్యను కడతేర్చి.. కొంచెం గ్యాప్ లో వారి పిల్లల్ని హత్య చేశాడు. స్నేహితుడి ఇద్దరు చెల్లెళ్లను సైతం దారుణంగా చంపి శవాలను తనకు వీలున్న చోట పడేస్తూ వెళ్లిపోయాడు. మొదట మూడు హత్యలను ప్రధాన నిందితుడు ఒక్కడే చేయగా, చివరగా చంపిన ముగ్గుర్ని మరో ముగ్గురు స్నేహితులతో కలిసి హత్య చేశాడని పోలీసులు తెలిపారు. డిసెంబర్ 9 నుంచి వారం రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగుర్ని హత్య చేయడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ వరుస హత్యలతో డిచ్‌పల్లి మండలం మాట్లూరులో విషాదఛాయలు కనిపిస్తున్నాయి. నిజమాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం మాక్లూర్ కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి కుటుంబం మొత్తం హత్యకు గురైంది. మాక్లూర్ కు చెందిన ప్రసాద్ కుటుంబం ఆ గ్రామాన్ని వదిలేసి మాచారెడ్డికి వెళ్ళిపోయి అక్కడ స్థిరపడింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. ప్రసాద్ కు మాక్లూర్ లో ఓ ఇల్లు ఉంది. ప్రసాద్ స్నేహితుడు ప్రశాంత్ ఆ ఇంటిపైన కన్నేశాడు. లోన్ ఇప్పిస్తానని చెప్పి అతని పేర రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. లోన్ రాకపోవడంతో ఇల్లును తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని ప్రశాంత్ పై ప్రసాద్ ఒత్తిడి చేశాడు. ఎలాగైనా ఆ ఇంటిని తన సొంతం చేసుకోవాలనుకున్న ప్రశాంత్.. మొత్తం ఆరుగుర్ని హత్య చేశాడు. మొదట ప్రసాద్ ను అతడి ఫ్రెండ్ ప్రశాంత్ హత్య చేశాడు. డిచ్‌పల్లి వద్ద హైవే పక్కన ఎవరికి అనుమానం రాకుండా ప్రసాద్ మృతదేహాన్ని పూడ్చి పెట్టాడు. ప్రసాద్ ను పోలీసులు తీసుకెళ్లారని చెప్పి నమ్మించి అతడి భార్యను తీసుకెళ్లి బాసర వద్ద గోదావరిలో పడేశాడు ప్రశాంత్. ప్రసాద్, రమణి దంపతులకు సంతానం ఇద్దరు కవల పిల్లలు. చిన్నారులు ఇద్దర్ని ఏవో మాయమాటలు చెప్పి బయటకు తీసుకెళ్లి.. కవల పిల్లల్ని హత్యచేసి పోచంపాడ్ సోన్ బ్రిడ్జి వద్ద కాలువలో పడేశాడు నిందితుడు ప్రశాంత్. మీ అన్నా వదినల్ని పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పి నమ్మించి ప్రసాద్ ఇద్దరు చెల్లెళ్లను వేర్వేరుగా తీసుకెళ్లి ప్లాన్ ప్రకారం హత్య చేశాడు. అయితే మొదటి 3 హత్యలు ప్రధాన నిందితుడు ప్రశాంత్ ఒక్కడే చేశాడని, తరువాత ముగ్గుర్ని మరో ముగ్గురు స్నేహితులతో కలిసి హత్య చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. కానీ గత కొన్ని

## ప్రజానాడి




# హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి

- బేగంపేటలో ఘనంగా స్వాగతించిన గవర్నర్, సిఎం



**హైదరాబాద్,డిసెంబర్18 :** శీతకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం సాయంత్రం హైదరాబాద్‌కి వచ్చారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డీజీపీ రవి గుప్తా సాదర స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ముర్ము వెళ్ళారు. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరిగి ఈ నెల 23వ తేదీన ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ ఐదు రోజుల్లో రాష్ట్రపతి వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మంగళవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీసు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బొల్లారం నుంచి బేగంపేట రూట్లో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. వాహనదారులు ప్రత్యామ్నాయ రూట్లో వెళ్లాలని పోలీసులు సూచించారు.

# తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

- తెలంగాణలో చలిగాలుల తీవ్రత
- ఉత్తర తెలంగాణలో పెరుగుతన్న చలి



**హైదరాబాద్,డిసెంబర్ 18 :** తెలుగు రాష్ట్రాలను చలి వణికిస్తోంది. కనిష్ట స్థాయిలి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. మరో నాలుగు రోజుల పాటు ఇలాంటి వాతావరణమే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పడిపోతున్నాయి. తెలంగాణలో చలితీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నది. చలిగాలులు తీవ్రత పెరిగింది. ఆకాశం మేఘావృతమై మెల్లగా పొగమంచు ఆవరించింది. ఉత్తర తెలంగాణలో చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. తూర్పు, ఆగ్నేయం వైపు నుంచి తెలంగాణ వైపు గాలులు వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాత్రివేళల్లోనే కాకుండా పగటి ఉష్ణోగ్రతలూ పడిపోతున్నాయని, రానున్న మూడు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగనున్నదని హెచ్చరించింది.గిరిజన ప్రాంతాలు చలికి అల్లాడిపోతున్నాయి. ఆదిలాబాద్, వరంగల్ కరీంనగర్ జిల్లాలను మంచు మేఘాలు కమ్మేస్తున్నాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదు అయింది. అక్కడ 11 డిగ్రీల సెల్సియస్ నమోదు అయింది. ఆదివారం మాత్రం ఆదిలాబాద్ జిల్లా అతి తక్కువ ఉష్ణోగ్రత 13.1 డిగ్రీలు నమోదు అయింది. గరిష్ట ఉష్ణోగ్రత ఖమ్మం జిల్లాలో 30 డిగ్రీలుగా రిజిస్టర్ అయింది. మిగతా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... మూడు నాలుగు ప్రాంతాల్లో 15 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు రిజిస్టర్ అయ్యాయి. గరిష్ట ఉష్ణోగ్రత కూడా ఒక్క ఖమ్మం మినహా అన్ని ప్రాంతాల్లో మిగతా 2లో..

# అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంపై విషప్రయోగం

- చికిత్స కోసం కరాచీ ఆస్పత్రిలో చేర్చినట్లు ప్రచారం
- పాక్‌లో ముందు జాగ్రత్తగా ఇంటర్‌నెట్ సేవల నిలిపివేత



**కరాచీ,డిసెంబర్18 :** పరారీలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం విషప్రయోగంతో పాకిస్థాన్‌లోని కరాచీ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరినట్లు సమాచారం. విషప్రయోగం కారణంగా అతన్ని ఆసుపత్రికి తరలించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయాన్ని పాక్ అధికారికంగా ధ్రువీకరించ లేదు. సంబంధిత ఆసుపత్రిలో గట్టి నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. 1993 ముంబై పేలుళ్ల సూత్రధారి, భారత్ మోస్ట్ వాంటెడ్ డాన్ దావూద్ ఇబ్రహీం చాలా సంవత్సరాలుగా పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. ముంబై దాడుల్లో 250 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా వేలాది మంది గాయపడ్డారు. ఈ పేలుళ్ల ప్రణాళిక, అమలులో అతని ప్రమేయం ఉందన్న ఆరోపణలలో భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులలో ఒకడిగా దావూద్ ఉన్నాడు. 2008లో 26/11 ఉగ్రదాడుల సమయంలో 10 మంది పాకిస్తానీ ఉగ్రవాదులకు దావూద్ ముంబైలో ఉన్న తన నెట్‌వర్క్ ద్వారా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సరఫరా చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. కరాచీలో దావూద్ ఇబ్రహీం ఉన్నాడని భారత్ సాక్ష్యాలను సమర్పించినప్పటికీ అతనికి తాము ఆశ్రయం ఇవ్వలేదని పాక్ తిరస్కరిస్తూ వస్తోంది. ముంబై పోలీసులు దావూద్ ఆసుపత్రిలో చేరడంపై అతని బంధువులు అలీషా పార్కర్ , సాజిద్ వాగ్లే నుంచి సమాచారాన్ని రాబట్టేందుకు యత్నిస్తున్నారు. అతను రెండో పెళ్లి చేసుకున్న తర్వాత కరాచీలో ఉంటున్నాడని సోదరి హసీనా పార్కర్ కుమారుడు ఎన్‌ఐఏకి వివరించాడు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మనీలాండరింగ్, దోపిడీ, ఆయుధాల స్మగ్లింగ్ వంటి నేర కార్యకలాపాలలో పాల్గొన్నాడు. అతన్ని చంపితే 25 మిలియన్ డాలర్లు ఇస్తామని గతంలో భారత్ ప్రకటించింది. అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో కూడా అతనికి సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంపై విషప్రయోగానికి పాల్పడ్డారనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయనకు కరాచీలో విషప్రయోగం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. పాకిస్తాన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నివేదికల ప్రకారం, అతని పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో చేరారు. దావూద్‌పై విషప్రయోగం జరిగిందన్న వార్తలను అధికారికంగా ఎవరూ ఇంత వరకు ధృవీకరించలేదు. దావూద్ చికిత్స పొందుతున్న ఆసుపత్రిలో కట్టుదిట్టమైన భద్రత ఉందని చెబుతున్నారు. ఆ ఆస్పత్రిలో దావూద్ ఒక్కడే పేషెంట్. ఆ ఆస్పత్రిలో పాకిస్థాన్ ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యులకు మాత్రమే చికిత్స అందిస్తుంటారు. దావూద్‌పై పాకిస్థాన్‌లో విషప్రయోగం జరిగిందన్న వార్త తర్వాత దేశంలో కలకలం రేగింది. పాకిస్థాన్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. సర్వర్ డౌన్ కారణంగా సేవలు నిలిచిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. దేశంలోని పలు పెద్ద నగరాలైన లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్ లలో కూడా సర్వర్ డౌన్ అయింది. ఇవే కాకుండా ఎక్స్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ కూడా పనిచేయడం లేదని పేర్కొన్నారు. రాత్రి 8 గంటల నుంచి ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నెట్, సైబర్ భద్రత, డిజిటల్ గవర్నెన్స్‌ను పర్యవేక్షించే నెట్బ్లాక్ అనే సంస్థ పాకిస్థాన్‌లో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై నిషేధాన్ని ధృవీకరించింది. దావూద్ ఇబ్రహీంపై ఎవరో విషప్రయోగం చేశారని, ఆ తర్వాత అతని ఆరోగ్యం క్షీణించిందని వార్తలు వస్తున్నాయని పాక్ జర్నలిస్ట్ ఒకరు అన్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని, కరాచీలోని ఓ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని, ఈ వార్త కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అది ఎంతవరకు నిజమో తెలియదు కానీ ఏదో జరుగుతోందనే విషయం మాత్రం తెలుస్తోంది.

## స్మోక్ బాంబ్ ఘటనపై దర్యాప్తు ముమ్మరం

### వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాల తనిఖీలు



**న్యూఢిల్లీ,డిసెంబర్18 :** పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో డిసెంబర్ 13న పలువురు వ్యక్తులు లోక్‌సభ గ్యాలరీలో అక్రమంగా ప్రవేశించి స్మోక్ గన్స్ విసిరిన ఘటనపై లోతైన దర్యాప్తు జరుగుతోంది. దీనివెనక కుట్రదారులను ఛేదించే క్రమంలో దర్యప్తు ముమ్మరం చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఢిల్లీ ప్రత్యేక విభాగ బృందాలు రాజస్థాన్, హరియాణా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో విస్తృతంగా దర్యాప్తు చేస్తున్నారు.నిందితుల్లో ఒకరైన సాగర్ శర్మను దక్షిణ రేంజ్‌లోని స్పెషల్ సెల్ బృందం విచారిస్తోంది. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనలో ప్రధాన సూత్రధారి అయిన లలిత్ ఝాను సౌత్ వెస్టర్న్ రేంజ్‌లోని జనక్‌పురి స్పెషల్ సెల్ టీమ్‌కు అప్పగించారు. ఇటీవల, ఈ బృందం రాజస్థాన్‌లోని నాగౌర్లో ధ్వంసమైన మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుంది. పోలీసులు 50 బృందాలుగా విడిపోయి వారి డిజిటల్, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత నేపథ్యం తదితర విషయాలను ఆరా తీస్తోంది. నిందితులను వెంట తీసుకెళ్లి దర్యాప్తు కొనసాగి స్తోంది. మరో నిందితురాలైన నీలం దేవిని ఢిల్లీలోని న్యూ ఫ్రెండ్స్ కాలనీలోని స్పెషల్ సెల్ టీమ్ దర్యాప్తు చేస్తోంది. దీనిని స్పెషల్ సెల్ కౌంటర్ ఇంటెలిజెన్స్ యూనిట్ అని కూడా పిలుస్తారు. నిందితులందరినీ శనివారం స్పెషల్ సెల్‌లోని వివిధ విభాగాలకు అప్పగించారు. ఉన్నత వర్గాల సమాచారం ప్రకారం.. వారిని తదుపరి విచారణ కోసం ఔఈఅ స్పెషల్ సెల్ బృందానికి అప్పగిస్తారు. దాడివెనక ఎవరున్నారన్న దానిపై నిగ్గు తేలాల్సి ఉందని ప్రధాని మోడీ కూడా ప్రకటన చేశారు. స్పీకర్ ఓం బిర్లా కూడా దర్యాప్తునకు ఆదేశించడంతో బృందాలు రంగంలోకి దిగాయి.


## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

### కార్గో ట్రక్కును కారు ఢీకొనడంతో నలుగురు దుర్మరణం



**ముంబై,డిసెంబర్18:** మహారాష్ట్ర అహ్మదనగర్‌లోని నాసిక్-పూణెళి హైవేపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న కార్గో ట్రక్కు కారును ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో కారులోని నలుగురు మృతి చెందారు. మృతుల్లో పసిబిడ్డ కూడా ఉండడం బాధాకరం. మృతులను ఓజస్వి ధంకర్ (2), ఆశా సునీల్ ధంకర్ (42), సునీల్ ధంకర్ (65), అభయ్ సురేష్ విశాల్ (48)గా గుర్తించారు. ఈ ప్రమాదం ఒకరు గాయాలతో బయటపడ్డారు. గాయాలైన వ్యక్తిని అస్మిత అభయ్ విశాల్‌గా గుర్తించారు. అతన్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వేగంగా వస్తున్న కార్గో ట్రక్ కారును ఢీకొట్టి బోల్తాపడిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో కారు నుజ్జు నుజ్జు కావడంతో అకోలే తాలూకాకు చెందిన నలుగురు ప్రయాణికులు మరణించగా.. ఒకరికి గాయాలయ్యాయని చెప్పారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ట్రక్కులో ఇనుప పైపులు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం తర్వాత ట్రక్కులోని ఇనుప పైపులన్నీ రోడ్డుపై చెల్లా చెదురుగా పడిపోయాయి. దీంతో హైవేపై ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## మళ్లీ కలవరపెడుతున్న కరోనా



### కొత్త వేరియంట్‌తో ఐదుగురు మృతి

**న్యూఢిల్లీ,డిసెంబర్18 :** దేశంలో కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. తాజాగా మరో ఐదుగురు చనిపోడం, కొత్త వేరియంట్ ప్రభావం చూపడం కలకలం రేపుతోంది.దేశంలో పలుచోట్ల కొత్త వేరియంట్లతో భయపెడుతోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా ఆదివారం 335 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 1,701కు చేరింది. జేఎన్-1నూతన కరోనా వేరియంట్ కారణంగా కేరళలో నలుగురు, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు చనిపోయారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. దేశంలో ఇప్పటివరకు నమోదైన కరోనా కేసుల సంఖ్య 4.50 కోట్లు దాటింది. తాజా కేసులతో కలిపి దేశంలో ఇప్పటివరకు 4,50,04,816 కరోనా కేసులు నమోదయ్యాయి. రికవరీ రేటు 98.91 శాతంగా ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కరోనా కారణంగా దేశంలో ఇప్పటివరకు 5,33,316 మంది చనిపోయారు. మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. అలాగే దేశంలో ఇప్పటివరకు 220.67 కోట్ల డోస్‌ల కోవిడ్ 19 వ్యాక్సిన్ ఇచ్చినట్టు కేంద్ర మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఃూగా నవంబర్ 18వ తేదీన 79 ఏళ్ల మహిళ నుంచి వచ్చిన నమూనా ఆర్టీ-పీసీఆర్ (ఖి-ఖఅఖీ) పరీక్షలో పాజిటివ్‌గా తేలింది. ఆమెకు ఇన్‌ఫ్లుఎంజా లాంటి అనారోగ్యాల తేలికపాటి లక్షణాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె కొవిడ్-19 నుంచి కోలుకున్నట్టు తెలిసింది. అంతకుముందు సింగపూర్‌లో ఉన్న ఒక భారతీయు యాత్రికుడు కూడా జేఎన్-1సబ్-వేరియంట్ బారిన పడ్డాడు. తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన ఆ వ్యక్తి అక్టోబర్ 25వ తేదీన సింగపూర్‌కు వెళ్లాడు. అయితే స్థానికంగా కానీ, తమిళనాడు రాష్ట్రంలో కానీ ఈ వేరియెంట్ కేసులేమీ నమోదు కాలేదని నివేదికలు వెల్లడించాయి.

## తెల్ల రేషన్ కార్డుల గుట్టు తేలేనా?



**హైదరాబాద్,డిసెంబర్18 :** బీఆర్ఎస్ పాలనలో పౌరసరఫరాల విభాగాన్ని అల్లకల్లోలం చేశారని, ఆ శాఖ వద్ద 90లక్షల టన్నుల ధాన్యానికి లెక్కల్లేవని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నిజానికి ఇదంతా ఎక్కడికి పోయిందన్న చర్చ సాగుతోంది. దీనిని మిల్లర్లు అమ్ముకున్నారా అన్న నిజం తేలాల్సి ఉంది. ఈ ధాన్యం ఉందా.. లేదా..మిల్లర్లు అమ్ముకున్నరా.. ఉంటే ఎక్కడుంది అనే గందరగోళం నెలకొంది. దీనిపై సమగ్ర పరిశీలన ప్రారంభించామని మంత్రి ప్రకటించారు. పదేండ్లలో ఈ శాఖ రూ. 56 వేల కోట్ల అప్పుల్లో ఉందని బాధ్యత చేపట్టిన మంత్రి ఉత్తమ్ తొలిరోజే ప్రకటించారు. ప్రస్తుతం రేషన్ కార్డుపై ఒక్కో వ్యక్తికి 6కిలోల బియ్యం ఇస్తుండగా.. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 5 కిలోలని, మిగతా కిలోబియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. ఇకపోతే రేషన్ బియ్యం చాలాచోట్ల లబ్ధిదారులకు చేరడం లేదన్నది వాస్తవం. అంతేగాకుండా ఆరోగ్యశ్రీలాంటి పథకాల కోసం చాలామంది గ్రామస్థాయిలో తెల్ల రేషన్ కార్డులు పొందారు కొత్తకార్డులు ఇచ్చే ముందు ఇలాంటి దొంగకార్డుల సంగతిని నిగ్గు తేల్చాల్సి ఉంది. బియ్యం ఎటు దారి మళ్లుతున్నాయో కూడా తేల్చాలి. ఇదంతా ఓ పెద్ద మాఫియాలాగా సాగుతోంది. దీనిని ఛేదించాలి. అప్పుడే ప్రజలకు న్యాయం జరగగలదు. ఆర్థికంగా ఆదా కాగలదు.

## వరంగల్ సీటు కోసం ఆరూరి ఆసక్తి

- ఎంపికి పోటీ చేసేందుకు లోపాయకారి యత్నాలు
- కాంగ్రెస్‌లో మళ్లీ చురుకుగా రాజయ్య



**వరంగల్,డిసెంబర్18 :** రెండు సార్లు వరంగల్ ఎంపీగా నెగ్గిన పసునూరి దయాకర్ ను కాదని, ఈసారి బీఆర్ఎస్ అధిష్టానం కొత్తవాళ్లకు చాన్స్ ఇస్తుందని ప్రచారం జరుగుతోంది. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన రమేశ్ లోక్‌సభ ఎన్నికల్లోనూ పోటీ చేయాలని చూస్తున్నారు. రిజర్వుడు సీటు కావడం ఆయనకు కలిసొచ్చే అంశం. పార్టీ జిల్లా అధ్యక్షునిగా రాజకీయ గురువు కడియం శ్రీహరితోపాటు మిగిలిన పార్టీ నేతలతో అరూరికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఎంపీ ఎన్నికలకు రమేశ్ రెడీగా ఉన్నట్లు సమాచారం. అయితే సిట్టింగ్ ఎంపీగా దయాకర్ మూడోసారి అవకాశం కోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ టికెట్ కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యతోపాటు గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన దొమ్మాటి సాంబయ్య పేర్లు ఇప్పటివరకు ముందు వరుసలో ఉన్నాయి. అయితే పోలీస్ జాబ్‌ను వదులుకుని రాజకీయాల్లోకి వచ్చిన దొమ్మాటి సాంబయ్య కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి పనిచేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఆయనే పోటీ చేశారు. మరోసారి అవకాశం ఇవ్వాలని గాడ్‌ఫాదర్లతో గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. మాస్ లీడర్‌గా సిరిసిల్ల రాజయ్యకు పార్టీ గుర్తింపు ఇచ్చినా.. అప్పట్లో వారి ఇంట్లో జరిగిన కోడలు, మనుమడు, మనుమరాలి ఆత్మహత్య ఇష్యూతో దూరం పెట్టింది. ప్రస్తుతం ఆయన పార్టీలో యాక్టివ్ అయ్యారు. ఎస్సీ నియోజకవర్గం వర్ధన్నపేట ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించగా, కేఆర్. నాగరాజుకు ఇవ్వడంతో తప్పుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాత మిత్రులతో కలిసి ఎంపీ టికెట్ కోసం ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. వీరికితోడు నమిండ్ల శ్రీనివాస్, పెరుమాండ్ల రామకృష్ణ, మహిళా కోటాలో భారతి, ఇతర జిల్లాల నేతలు టికెట్?దక్కించుకోవాలని చూస్తున్నారు.

## చెన్నకేశవనాథస్వామికి చెందిన 10 ఎకరాలు మాయం

### భూములను పట్టించుకోవడం లేదంటూ స్థానికుల ఆందోళన

**జగిత్యాల,డిసెంబర్18 :** జగిత్యాల జిల్లాలో దేవుడి భూములను రక్షించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. రాయికల్‌లోని శ్రీచెన్నకేశవనాథ ఆలయానికి చెందిన సుమారు 10 ఎకరాలు రికార్డుల్లో కనిపించడం లేదు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఈ భూముల విలువ సుమారు రూ.10 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై కొంతకాలంగా రాయికల్ వాసులు ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఈ భూములకు సంబంధించి ఎన్ని ఫిర్యాదులు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భూముల జాడ కనుక్కోవాలని ప్రజలు కోరుతున్నారు. కాకతీయుల కాలంలో ఆలయ అభివృద్ధికి ధనంతో పాటు 10 ఎకరాల భూమి ఇచ్చినట్లు తెలుస్తోంది. శాసనాల ఆధారంగా దేవాలయానికి ఇచ్చిన 10 ఎకరాలు ఆచూకీ లభించడం లేదు. గతంలో రాయికల్ తహసీల్ ఆఫీస్‌ను నక్సల్స్ దహనం చేయడంతో వీటికి సంబంధించిన డాక్యుమెంట్స్ కాలిపోయినట్లు తెలుస్తోంది. రాయికల్ మున్సిపాలిటీగా ఏర్పడడంతో భూముల విలువ పెరిగింది. ఈ మేరకు ఇప్పటి విలువ ప్రకారం ఈ భూములకు రూ.10 కోట్ల పైగానే పలుకుతోంది. సర్వే నంబర్ల జాడ లేదని ఆఫీసర్లు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. భూముల కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడంపై ప్రజలు,స్థానిక బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి



(మొదటిపేజీ తరువాయి)

25 నుంచి 28 మధ్యే ఉంది. రాష్ట్రంలో చాలా చోట్ల సాధారణం కంటే 2 డిగ్రీల మేర తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వెల్లడించింది. పలు చోట్ల అత్యల్పంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 13.1 డిగ్రీలు, మెదక్‌లో 14.3, రంగారెడ్డిలో 15.7, హైదరాబాద్‌లో 16.2, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో 17 చొప్పున, నల్లగొండలో 17.4, నిజామాబాద్ 18.1, మహబూబ్‌నగర్ 20.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. గాలిలో 50 శాతం తేమ నమోదైనట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్టు పేర్కొన్నది బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, సముద్రం నుంచి తమిళనాడుతోపాటు పరిసర ప్రాంతాలపైకి తూర్పు గాలులు వీస్తున్నాయని వాతావరణశాఖ వెల్లడించింది. గాలుల ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమల్లో భారీ వర్షాలు కురవనున్నట్టు అమరావతి వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుందని, మరో 24 గంటల్లో నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, శ్రీసత్యసాయి, బాపట్ల, గుంటూరు, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయని పేర్కొన్నారు.



## మారనున్న కెసిఆర్ కిట్ పేరు

**హైదరాబాద్,డిసెంబర్18 :** మాజీ సీఎం కేసీఆర్ పేరిట ఉన్న స్కీమ్‌ల పేర్లను మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషనల్ కిట్ పేరిట రెండు స్కీమ్‌లు ఉన్నాయి. ప్రభుత్వ దవాఖాన్లలో డెలివరీ చేయించుకున్న మహిళలకు కేసీఆర్ కిట్ ఇస్తున్నారు. ఇదే స్కీమ్ కింద ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగ పిల్లాడైతే రూ.12 వేలను దశలవారీగా తల్లి అకౌంట్‌లో వేస్తారు. రెండేండ్లుగా కిట్‌లు మాత్రమే ఇస్తున్నారు. డబ్బులు ఇవ్వడం ఆపేశారు. కేసీఆర్ న్యూట్రిష నల్ కిట్ స్కీమ్‌ను ఈ ఏడాదే ప్రారంభించారు. ఈ స్కీమ్ కింద గర్భిణులకు పోషకాహార పదా ర్థాలను అందజేస్తున్నారు. ఈ రెండు స్కీమ్‌లను ఇలాగే కొనసాగించే యోచనలో ఉన్న కాంగ్రెస్ సర్కార్, వాటి పేర్లను మాత్రం మార్చే ఆలోచన చేస్తున్నది. ఇప్పటికే ఈ అంశంపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులతో చర్చించినట్టుసమాచారం.కొత్తగా ఏం పేర్లు పెట్టాలనే అంశంపై స్పష్టత రాలేదని వారు తెలిపారు.

## మద్యం మత్తులో కారు డ్రైవింగ్

### ప్రమాదంలో పాదచారి దుర్మరణం

**హైదరాబాద్,డిసెంబర్18 :** చైతన్యపురిలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో యువకుల కారు నడపడంతో జరిగిన ప్రమా దంలో ఒక పాదాచారుడు మృతి చెందాడు. అలాగే కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. యువకు లంతా కలిసి ఓ బర్త్‌డే పార్టీకి వెళ్లి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. నలుగురిని గాంధీ ఆసుపత్రికి.. మిగిలినవారిని ఓమ్ని హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని సమీక్షించారు.కారుచౌటుప్పల్ ఎమ్మార్వో హరికృష్ణకు చెందినదిగా గుర్తించారు. ఆ కారును ఎమ్మార్వో కుమారుడు సాయి కార్తీక్ నడిపినట్టు తెలుసుకున్నారు.ఈఘటనపై చైతన్యపురి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# తెలంగాణ నుంచి పోటీకి సోనియాకు ఆహ్వానం

- తీర్మానించిన కాంగ్రెస్ పిఏసి సమావేశం
- 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీల నియామకం
- వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణ
- ఆరుగ్యారెంటీల అమలుకు గ్రామ సభల ద్వారా లబ్దిదారుల ఎంపిక



**హైదరాబాద్,డిసెంబర్18 :** కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఈసారి తెలంగాణ నుంచి పార్లమెంట్ స్థానానికి పోటీ చేయాలని తెలంగాణ పీఏసీ తీర్మానించింది. గాంధీ భవన్ లో సోమవారం కాంగ్రెస్ పొలిటికల్ కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఏసీ ఛైర్మన్ మాణిక్ రావ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కన్వీనర్ షబ్బీర్ అలీ, వీహెచ్ తో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు. ముందుగా అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు పీఏసీ కృతజ్ఞతలు తెలిపింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తొలిసారి జరిగిన పీఏసీ సమావేశంలో 5 అంశాలే ఎజెండాగా చర్చించారు. పార్లమెంట్ ఎన్నికల వ్యూహం, నామినేటెడ్ పోస్టుల భర్తీ, ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను పీఏసీ కన్వీనర్ షబ్బీర్ అలీ మీడియాకు వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతీ పార్లమెంట్ సెగ్మెంట్ కు ఒక్కో మంత్రికి ఇంఛార్జీ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇంఛార్జులను కాంగ్రెస్ పార్టీ నియమించింది. వచ్చే ఏడాది మార్చిలో పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా మంత్రులు, సీనియర్ నేతలను ఇంఛార్జులుగా నియమిస్తూ మార్పులు చేసినట్లు కాంగ్రెస్ హైకమాండ్ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా సీతక్క, పెద్దపల్లి పార్లమెంట్ ఇంఛార్జిగా శ్రీధర్‌బాబు, కరీంనగర్ పార్లమెంట్ ఇంఛార్జిగా పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా జీవన్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా పి.సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నియమించింది.మెదక్ పార్లమెంట్ ఇంఛార్జిగా దామోదర్ రాజనర్సింహ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంఛార్జిగా తుమ్మల నాగేశ్వరరావు, సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాల ఇంఛార్జిగా భట్టి విక్రమార్క, చేవెళ్ల, మహబూబ్‌నగర్ స్థానాల పార్లమెంట్ ఇంఛార్జిగా సీఎం రేవంత్‌రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంఛార్జిగా జూపల్లి కృష్ణారావు, నల్గొండ పార్లమెంట్ ఇంఛార్జిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జిగా కొండా సురేఖ, మహబూబాబాద్, ఖమ్మం స్థానాల పార్లమెంట్ ఇంఛార్జిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ నియమించింది. జనవరిలో పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపింది. ఇకపోతే ముందుగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చి సంపూర్ణ మద్దతు పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ఏఐసీసీ అగ్ర నేతలు, ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ఇంచార్జులుగా పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు చెపుతూ తీర్మానం చేశారు. ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకున్నది. ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబర్ 28వ తేదీ నుంచి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రకటించింది. పెన్షన్ పెంపు, మహిళలకు రూ. 2500లు, రూ. 500లకే గ్యాస్, ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొంది. ఇందుకోసం గ్రామాల్లోనే గ్రామసభలు నిర్వహించి ఈ సభల ద్వారానే దరఖాస్తులు తీసుకోవడంతో పాటు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు షబ్బీర్ అలీ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున, అటు ప్రభుత్వం తరుపున ప్రతినిధులను నియమించి గ్రామ సభలను నిర్వహించనున్నారు. సభ ద్వారా దరఖాస్తులు స్వీకరించి.. అందరి ఆమోదం తెలిపిన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు. అయితే దీని పర్యవేక్షణకు ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించనున్నారు. పథకాల అమలులో తమ కార్యకర్తలకే తొలి ప్రాధాన్యం ఉంటుందని, ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గతంలోనే చెప్పినట్లు తెలిపారు. ఇక కొత్త హౌసింగ్ శాఖ ఏర్పాటు చేస్తున్నట్లు షబ్బీర్ అలీ వెల్లడించారు. అయితే ఇది పార్టీ నిర్ణయం. ఇక ప్రభుత్వం నుంచి కూడా దరఖాస్తుల స్వీకరణ, అమలుపై స్పష్టమైన ప్రకటన రావాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలోనే పథకాలు ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తారని షబ్బీర్ అలీ తెలిపారు. పథకాల అమలుకు సంబంధించిన విధి విధానాల రూపకల్పనపైనా సీఎం స్పష్టతనిస్తారని తెలిపారు.

## మిడ్‌మానేరు బాధితులకు పరిహారం చెల్లించాలి

### సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్,డిసెంబర్18 :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం నాడు బహిరంగ లేఖ రాశారు. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం అభినందనీయం. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మిడ్ మానేరు బాధితుల సమస్యలను బండి సంజయ్ లేఖలో ప్రస్తావించారు. ఒక్కో బాధిత కుటుంబానికి ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల 4 వేలు చెల్లించాలి. నీలోజిపల్లి నుంచి నందిగామ, అగ్రహారం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను, స్కిల్ డెవలప్ మెంట్ కాలేజీని ఏర్పాటు చేయండి. అర్హత లేకున్నా మిడ్ మానేరు ముంపు ప్యాకేజీ పరిహారం తీసుకున్న రాజ్యసభ సభ్యులు సంతోష్ రావుతో పాటు మాజీ సీఎం కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలి. తక్షణమే సంబంధిత శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలి. త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో ప్రజా అకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలని బండి సంజయ్ సూచించారు.

## పూలతో ప్రేమగా...శాలువాలు... బొకేలతో శీనన్నకు శుభాకాంక్షలు

### ఉమ్మడి జిల్లా నుంచి తరలొచ్చిన ప్రజానీకం



**ఖమ్మం,డిసెంబర్18 :** ఖమ్మం నగరంలోని ఆయన గుమ్మంలో తొలిసారిగా అడుగుపెట్టిన మంత్రి పొంగులేటికి ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఘనస్వాగతం పలికింది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాకు విచ్చేసిన శీనన్నకు శాలువాలు, బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. పూల మొక్కలను ప్రేమతో అందించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఉన్నతస్థాయి వర్గానికి చెందిన వారు మొదలు సామాన్య ప్రజానీకం వరకు ప్రతి ఒక్కరూ శీనన్నను కలిశారు. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారు చేసిన చిరు సత్కారాలను స్వీకరించారు. ఉమ్మడి జిల్లా ప్రజల ఆదరాభిమానాలే తనకు ఉన్నత పదవి వరించేలా చేసిందని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ఉదయం 06.30గంటల నుంచి మొదలైన తాకిడి మధ్యాహ్నం మూడు గంటల వరకు కూడా కొనసాగింది. శీనన్నను కలిసేందుకు వచ్చిన వాహనాలు క్యాంపు కార్యాలయం బయట బారులు తీరాయి.

## వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో విప్లవాత్మకం

### కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

### క్యాంపు కార్యాలయంలో ప్రారంభించి సిఎం జగన్

**అమరావతి,డిసెంబర్18 :** డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత




వైద్యం, కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీసీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఏమన్నారంటే... ప్రజలంతా మంచి ఆరోగ్యంగా ఉండాలన్న గొప్ప ఆలోచనతో మన రాష్ట్రంలోని అందరికీ అత్యున్నత స్థాయి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందాలనే తలంపుతో నిరంతరం వినూత్న సంస్కరణలు, వినూత్న మార్పులు తీసుకొస్తున్న సీఎంగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు, ఆరోగ్యశ్రీ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించబోతున్న సీఎంగారు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతారు, నాడు వైఎస్సార్ గారు ఈ పథకానికి ప్రాణం పోస్తే నేడు మన సీఎంగారు మరింత విస్తరించారు. దేశ చరిత్రలోనే మొదటిసారి జగనన్న ప్రభుత్వం 53 వేలకు పైగా నియామకాలు చేసిన ఘనత దక్కింది. ప్రతి పార్లమెంట్ పరిధిలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, ప్రతి ఇంటికి ఆరోగ్యశ్రీ భరోసా, ప్రతి గుమ్మానికి ఫ్యామిలీ డాక్టర్, ప్రతి పల్లెకు జగనన్న ఆరోగ్య సురక్ష, కొంతమందికి ఇవి కనిపించడం లేదు, వారికి కూడా డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ఉంది, సీఎంగారు చేస్తున్న ఈ యజ్ఞాన్ని మనమంతా ముందుకు తీసుకువెళదాం, వైద్యులు వైద్యంలో మిరాకిల్స్ చేస్తారని వింటుంటాం, కానీ మన జగనన్న వైద్య ఆరోగ్యరంగంలో మిరాకిల్స్ చేస్తూ ముందుకెళుతున్నారు, సీఎంగారు ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారని అన్నారు.

## తెలంగాణలో జూడాల సమ్మె పిలుపు

(మొదటిపేజీ తరువాయి)



డీఎంఈ రమేశ్ రెడ్డి ప్రకటించారు.'అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే పీజీ వైద్య విద్యార్థులకిచ్చే స్టైఫండ్ తక్కువగా ఉంది. 3, 4 నెలలకోసారి స్టైఫండ్ విడుదల చేస్తే అప్పుల భారాన్ని మోయలేకపోతున్నాం. పీజీ చేస్తున్న వారిలో అత్యధికులకు పెళ్లిళ్లయ్యాయి. ఇళ్లు, వాహన రుణ వాయిదాలు కట్టలేని దుస్థితి నెలకొంది. ప్రభుత్వం నెలనెలా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జూడాల అధ్యక్షుడు కౌశిక్ కుమార్ తెలిపారు. కాగా, జూడాల సమ్మె నేపథ్యంలో వైద్య సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. గాంధీ ఆస్పత్రిలో రోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. అయితే, ఇటీవల ఆదిలాబాద్ రిమ్స్ లోనూ జూనియర్ వైద్యులపై జరిగిన దాడికి నిరసనగా జూడాలు ఆందోళన చేపట్టారు. విధులు బహిష్కరించి, దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13న వైద్య విద్యార్థులపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. రిమ్స్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి కుమార్ కొందరి బయటి వ్యక్తులను తీసుకొచ్చి మెడికోలపై దాడికి పాల్పడగా పలువురికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో జూడాలు ఆగ్రహం వ్యక్తం చేసి నిరసన తెలిపారు. దీంతో ఉద్రిక్తత నెలకొనగా, కలెక్టర్ ఓ కమిటీ ఏర్పాటు చేశారు. రిమ్స్ యాజమాన్యం దాడికి పాల్పడిన ప్రొఫెసర్ ను టర్మినేట్ చేయగా, పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం కమిటీతో చర్చలు సఫలం కాగా ఈ నెల 16న జూడాలు సమ్మె విరమించారు.

## ఒకే కుటుంబంలో ఆరుగురి దారుణహత్య

(మొదటిపేజీ తరువాయి)

రోజులుగా నిజామాబాద్ జిల్లాలో వరుస మృతదేహాలు బయటపడటంతో పోలీసులకు సైతం ఏం జరుగుతుంతో అర్థం కాలేదు. అంతలోనే మొత్తం ఆరు హత్యలు జరిగాయి. నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. స్నేహితుడి కుటుంబంతో ఏ గొడవలు లేకున్నా, ఆస్తి కోసం ఆ కుటుంబం మొత్తాన్ని అంతం చేసినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు సేకరించాక పోలీసులు త్వరలోనే మీడియాకు వివరాలు వెల్లడిస్తామన్నారు.

## భారీ ఉగ్రకుట్ర భగ్నం చేసిన ఎన్ఐఎ

(మొదటిపేజీ తరువాయి)




పట్టుబడిన వారంతా పేలుళ్లకు కుట్ర పన్నినట్లు, దాడుల ప్రణాళికతో కూడిన పత్రాలూ లభ్యమైనట్లు తెలిపింది. కర్ణాటక, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఢిల్లీ పోలీసుల సహకారంతో ఔఎం ఈ సోదాలు జరిపింది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థకు చెందిన 8 మంది ఏజెంట్లను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్ర కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్నారు. బళ్లారి మాడ్యూల్‌పై కొన్ని రోజుల క్రితం జాతీయ దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసింది. అప్పటి నుంచి రాష్ట్ర పోలీసులు, ఇతర కేంద్ర సంస్థలతో కలిసి నిందితుల కోసం వేట కొనసాగిస్తోంది. ఇందులో భాగంగానే ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. బళ్లారి మాడ్యూల్ లీడర్ మినాజ్ అలియాస్ మహ్మద్ సులేమాన్‌నూ అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితులు ఒకరితో ఒకరు సంప్రదింపులు జరపడానికి ఇన్‌స్టాంట్ మెసేజింగ్ యాప్‌లను ఉపయోగించారని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. పేలుడు పదార్థాలను ఉపయోగించి ఐఈడీలు, ఇతర పేలుడు పరికరాలను రూపొందించడాని కి ఎలాన్ చేశారు. కళాశాల విద్యార్థులను ఉగ్ర కార్యకలాపాల దిశగా ఆకర్షించేందుకు కూడా ప్రయత్నాలు చేసినట్లు తేలింది. మినాజ్ నేతృత్వంలో వీరంతా పని చేస్తున్నారు. నిందితుల వద్ద నుంచి ఎన్ఐఏ అధికారులు పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాలకు ఉపయోగించే ముడి సరకులైన సల్ఫర్, పొటాషియం నైట్రేట్, బొగ్గు, గన్‌పౌడర్, చక్కెర, ఇథనాల్, పదునైన ఆయుధాలు ఉన్నాయి. నగదు, నేరారోపణ పత్రాలు, స్మార్ట్‌ఫోన్‌లు, ఇతర డిజిటల్ పరికరాలను కూడా నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. బాంబు పేలుళ్లకు పాల్పడేందుకు ఐఈడీల తయారీకి ఈ సామగ్రిని ఉగ్ర ముఠా సభ్యులు ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా వీరంతా ఉగ్ర సంస్థలతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు ఎన్ఐఏ దర్యాప్తుల తేలింది. ఉగ్ర కార్యకలాపాల కోసం కళాశాల విద్యార్థులను నియమించుకోవడంపై వీరు దృష్టి పెట్టినట్లు దర్యాప్తులో తేలింది. ఇందుకోసం ముజాహిదీన్?కు చెందిన పత్రాలను పంపిణీ చేస్తున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఢిల్లీ పోలీసుల సహకారంతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. డిసెంబర్ 14న ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు వివరించారు. అప్పటి నుంచి రాష్ట్ర పోలీసులు, కేంద్ర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటున్నా. తాజా దాడులతో 8 మందిని అరెస్ట్ చేసి..ఉగ్రకుట్రను భగ్నం చేసింది.

## తిరుపతిలో గవర్నర్‌కు ఘన స్వాగతం

**తిరుపతి,డిసెంబర్18 :** రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి సోమవారం ఉదయం చేరుకున్న రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహానికి బయల్దేరి వెళ్లారు. మధ్యాహ్నం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆడిటోరియం నందు ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



## పస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే ద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు, 143 గ్రామ పంచాయతీలు ఉండగా, 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా, 43 భవనాలు ఇజీఎస్ క్రింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఇజీఎస్ క్రింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు క్రింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు వాగు నుండి లిఫ్ట్ లేకుండా, గ్రావిటీ తో సీతారామ ప్రాజెక్టుకు నీరు వెళుతుందా, ప్రణాళిక చేయాలన్నారు. పాలేరు లింక్ కెనాల్ కు సంబంధించి, భూసేకరణకు, రైతులతో మాట్లాడతానని, పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబల్



బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా, లాటరీ ద్వారా, ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. తహశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు, పాస్ బుక్ లు పునః పరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డీవోలు ఇట్టి విషయాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. వైద్యాధికారులు క్షేత్ర స్థాయిలో విధులకు హాజరు అవుతున్నది, పనిచేయు స్థలంలో ఉంటున్నది నివేదిక ఇవ్వాలన్నారు. 7/24 వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కల్గెలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాలసిస్ రోగులు నియోజకవర్గంలో ఎంతమంది ఉన్నది తెలపాలని, వైద్య విషయంలో పాలేరు ను ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. నియోజకవర్గ పరిధిలో నగరానికి చుట్టుపక్కల జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించాలని, నిబంధనల మేరకు పనులు జరగాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఇబ్బందులు, సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఉద్యోగులు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, పాలసీలపై ఇన్ పుట్ ఇవ్వాలని, సమిష్టి గా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రారంభమయి 50 శాతానికి పైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పునః సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేస్తామని, ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, రెవిన్యూ, భూ, అనేక సెక్టార్లలో సంస్కరణలు తెస్తామని, అందరం కలిసి ప్రజలకు మంచి చేసినదే నిజమైన పరిపాలన అని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా అధికారులు, డివిజన్, పాలేరు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (19-12)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 12/19/2023 2:52 AM Page 4



# పదేళ్ల పాపాలను కడిగి పారేయాల్సిందే !

పదేళ్ల పాలనలో నరనరానా ఆవరించిన అహంకారంతో..తామే ఇంకా అధికారంలో ఉన్నట్లుగా..తామే తెలంగాణను అభివృద్ధి చేసినట్లుగా..గతంలో కాంగ్రెస్ అంతా పాపాలు చేసినట్లుగా..తెలంగాణ తెచ్చింది తామే అన్నట్లుగా..అప్పులు చేసింది కూడా అభివృద్ధి కోసమే అన్నట్లుగా ..అధికార పక్షాన్ని చులకనగా చేసి మాట్లాడుతూ.. విపక్ష బిఆర్ఎస్ నేత కెటిఆర్ అసెంబ్లీ వేదికగా చేసిన ప్రసంగం చూసిన వారికి ఎవరికైనా ఏవగింపు కలుగుతుంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపాల్సిన సందర్భం..గవర్నర్ ప్రసంగంలో ఎప్పుడైనా ఆ ప్రభుత్వం ఏం చెప్పదల్చుకుందో మాత్రమే పొందుపరుస్తారు. దాంట్లో నిజానిజాలపై చర్చించాలి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. పదేళ్ల క్రితం నాటి ఉమ్మడి ఎపి గురించి చర్చించాల్సిన అసవరం ఇప్పుడు లేదు. ఎందుకంటే తెలంగాణ ఏర్పడ్డ తరవాత పదేళ్లుగా టిఆర్ఎస్‌గా ఉన్న బిఆర్ఎస్ పాలించింది. వారి హయాంలో జరిగిన అభివృద్ధి, అవకతవకలే ఇక్కడ ప్రధానం. అయితే తెలివిగా ప్రతిపక్షం అవేవీ చర్చకు రాకుండా ఉండడం కోసం ముందే ఎదురుదాడికి దిగింది. తమ బండారం ఎక్కడ బయటపడు తుందో అన్న భయం లోపల ఉన్నా.. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించింది. ఇకపోతే గత దశాబ్దకాలంగా అసెంబ్లీలో చర్చ అన్నది లేకుండా చేశారు. కాంగ్రెస్‌ను నిర్వీర్యం చేయడం ద్వారా ప్రతిపక్షం అన్నది లేకుండా చేశారు. ఉన్న ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి సమావేశాల్లో చర్చలకు ఆస్కారం లేకుండా చేశారు. ఇవన్నీ బిఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కెటిఆర్ మరిచపోయినట్లు ఉన్నారు. తాము 39మందిమి ఉన్నామని, తమకు ఎక్కువ సమయం ఇవ్వాలని పట్టుబట్టడం చూస్తుంటే గురివిందగింజ సామెత గుర్తుకు రాదు. ఇకపోతే కాంగ్రెస్‌ను తిట్టడమే ఇక తమ జీవిత లక్ష్యం అన్న చందాన కెటిఆర్, హరీష్ రావుల ప్రసంగం సాగింది. నిజానికి ఎందుకు ఓడామనే ఇంగితం ఎక్కడా కానరాలేదు. ఎందుకు మమ్మలను ప్రజలు వ్యతిరేకించారో ఆత్మవిమర్శ చేసుకోలేదు. ప్రగతిభవన్ ముందు కంచెను తొలగిస్తే దానిని కూడా ఎద్దేవా చేసిన తీరు దారుణం కాక మరోటి కాదు. అది కాంగ్రెస్ హయాంలోనే నిర్మించారని సుద్దులు పలికారు. నిజంగానే కాంగ్రెస్ హయాంలో వేస్తే ప్రజల కోసం ఎందుకు తొలగించలేదో..దానిని మరింత పటిష్టం ఎందుకు చేసుకున్నారో చెప్పలేకపోయారు. తగుదునమ్మా అంటూ..ఎదురుదాడి చేసే ప్రయత్నం చేసి జనం నవ్వుకునేలా చేసుకున్నారు. నిరంతర కరెంట్ కోసం అప్పులు చేశాయమని, అభివృద్ధి కోసం అప్పలు చేశామని, కాళేశ్వరం బృహత్తర ప్రాజెక్టు అంటూ చర్విత చరణంగా అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా అదే పాటపాడారు. మండలిలో ఎమ్మెల్సీ కవిత, ఇతర బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు కూడా ఇదే తరహాలో ప్రభుత్వాన్ని విమర్శలు చేసే ప్రయత్నం చేశారు. కాళేశ్వరంపై అబద్దాలు ప్రచారం చేస్తూ వచ్చారు. నిజానికి కాళేశ్వరం ద్వారా ఎంత నష్టపోయామో.. ఇంకా ఎంత నష్టపోతున్నామో తెలుసుకునే ప్రయత్నం ఏనాడూ చేయలేదు. కాళేశ్వరం నడపడం కూడా అసాధ్యమని ఆనాడూ,ఈనాడు కూడా మేధావి లోకం హెచ్చరిస్తూనే వచ్చింది. అందుకే కెటిఆర్ అసెంబ్లీలో చేసిన ప్రసంగం చూస్తే ఆత్మరక్షణ కోసం ఎదురు దాడి మంత్రం పఠించారని అర్థం అవుతుంది. ఆత్మస్తుతి పరనింద అన్నచందంగా కొనసాగించారు. దీంతో సిఎం రేవంత్ రెడ్డి కూడా గట్టిగానే..ధీటుగానే జవాబు ఇచ్చారు. అవినీతి బట్టబయలు చేస్తామన్నారు. కూర్చోబెట్టి అవినీతి చిట్టా విప్పుతామన్నారు. అన్నట్లుగానే మేడిగడ్డ కుంగుబాటుపై సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించారు. ఇలా చేయడం వల్ల అసలు నిజాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు దెబ్బతినడం, లీకేజీల విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశాక ప్రజల్లో కూడా చర్చ మొదల య్యింది. ఇది జరాగాలని వారు కూడా కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత సభ్యులందరినీ మేడిగడ్డ పర్యటనను తీసుకు వెళ్తామని కూడా సిఎం చెప్పారు. గతంలో కాళేశ్వర వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇదే కాంగ్రెస్ సభ్యులు ఎప్పుడు కాళేశ్వరం వెళతామన్నా వెళ్లనీయలేదు. ఏదో లేకపోతే ఎందుకు వెళ్లనీయలేదన్న అనుమానాలు వచ్చాయి. బ్యారేజీ ఎందుకు కుంగిపోయింది.. ఎందుకు పనికి రాకుండా పోయింది..అనే విషయాలన్నీ విచారణలో నిగ్గుతేలుతాయి. బ్యారేజీల కాంట్రాక్టులు ఎవరు ఇచ్చారు..వారి వెనుక ఉన్న మంత్రులు లేదా ఇతరులు ఎవరు...అందులో అధికారుల పాత్ర ఏమిటి..వంటే అనేక విషయాలు బయటకు రావాల్సి ఉంది. అది ప్రజల సొమ్ముతో కట్టినప్పుడు దాని పూర్వాపరాలు తెలుసుకునే హక్కు ప్రజలకు కూడా ఉంది. లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టుపై అసలు నిజాలు ప్రజలకు తెలియకుండా దాచడమే పెద్ద నేరం. కానీ దానిని ఓ భూలోక అద్భుతంగా ప్రచారం మాత్రం చేసుకున్నారు. నిజానికి గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనా వైఫల్యా లను సరిదిద్దాల్సిన గురుతర బాధ్యతను ప్రజలు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అప్పగించారు. అంతేకాదు అవినీతిని వెలికి తీయాలి. ఉద్యోగ నియామకాలపై ఇంతకాలం చేసిన తప్పుడు ప్రకటనల వెనక ఉన్న నిజాలను వెలికితీయాలి. ఎవరెవరు ఎంతెంత ఆస్తులు కూడబెట్టారో వెలికి తీయాలి. ఇసుక, మైనింగ్ దోపిడీలను వెలికి తాయాలి. భూ కబ్జాలపై నిగ్గు తేల్చాలి. ఎంత చెప్పుకున్నా గత బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేర లేదన్నది అక్షరసత్యం. ప్రగతిభవన్ కేవలం కెసిఆర్ కుటుంబ సభ్యులకే పరిమిత మయ్యింది. సచివాలయం జర్నలిస్టులకు కూడా అనుమతిలేని పాలనాభవనంగా మారింది. ఇవన్నీ కూడా కాదనలేని నిజాలు. వీటి గురించి కెటిఆర్ మాట్లాడి వుంటే బాగుండేది. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టు లను చేపట్టడం ఒక ఎత్తయితే అందులో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు అద్భుతం అంటూ గోబెల్స్ ప్రచారాలు సాగించారు. అనవసరమైన ఖర్చులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఇకపోతే బిశ్వాల్ కమిటీ సిఫారసుల ప్రకారం రాష్ట్రంలో 1.91లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే భర్తీ చేయడా నికి గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. అందుకే నిరుద్యోగులు ఆందోళన చేసినా వారిని పట్టించుకోలేదు. సర్వీస్ కమిషన్‌ను భ్రష్టు పట్టించారు.

# హైదరాబాద్ తొలి మేయర్ మాస్టర్ ప్లానర్ కొర్వి కృష్ణస్వామి

## డిసెంబర్ 19..కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ వర్ధంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్. ఈ పేరు చాలామంది విని ఉండక పోవచ్చు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయనకు సంబంధించి ఒక రంగం గురించి చెప్పి, మిగిలిన వాటిని చులకన చేస్తే అది ఆత్మ ఆత్మ ద్రోహము అవుతుంది. ఆయన స్పృశించని అంశం లేదు. కాలూనని రంగం లేదు. ఏ అంశంలో లోతుగా అధ్య యనం చేసినా, అది పి. హెచ్. డి. సంపాదించి పెడుతుంది. రాజకీయ నాయకునిగా, హైదరాబాద్ మేయర్ గా, సిటీ మాస్టర్ ప్లానర్ గా, బి.సి. సంఘాల స్థాపకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా, ముదిరాజ్ కుల బాంధవునిగా, పాఠశాలల స్థాపకునిగా, హిందీ భాష ప్రోత్సాహకునిగా, యాదగిరి దేవస్థాన ధర్మకర్తగా, నిజాం రాష్ట్ర విద్యా సహాదారు బోర్డు సభ్యునిగా, ఇలా ఒక్కటేమిటి అడుగిడిన ప్రతి చోటా తనదయిన ముద్ర వేసి, ఆయన అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయ మైనవి. ఆయనే కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ (ఆగష్టు 25, 1893 - డిసెంబర్ 19, 1967). స్వాతంత్ర్య సమర యోధుడిగా, రచయితగా, విద్యావేత్తగా, ప్రభుత్వోద్యోగిగా హైదారాబాద్ మేయర్‌గా, ఆంధ్ర మహాసభ నిర్వాహకులుగా, ముదిరాజ్ మహాసభ నిర్మాతగా, బహుజన వైతాళికులుగా, పరిపాలనా దక్షులుగా ప్రజల మన్నన లందు కున్న బహుముఖ ప్రజ్ఞాశాలి కృష్ణస్వామి.



తెలంగాణ ఖ్యాతిని ముఖ్యంగా హైదరాబాద్ ఉన్నతిని, ప్రాము ఖ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కృష్ణస్వామి ముదిరాజ్ హైదరాబాద్‌లో సామాజిక, రాజకీయ ఉద్యమాలకు ఒకనాడు కేంద్ర బిందువుగా ఉన్నారు. దేశ 'స్వాతంత్ర్యోద్యమ చరిత్ర' రాసే ప్యానెల్‌లో కృష్ణస్వామి కూడా సభ్యుడిగా ఉన్నారు. 25 ఏళ్ళకు పైగా కౌన్సిలర్‌గా, మేయర్‌గా హైదరాబాద్ రాజకీయాలలో రాణించారు.

1955లో డిప్యుటి మేయర్‌గా ఎన్నికయ్యారు. ఈ హోదాలో అనేక కమిటీకు సహాదారుగా పని చేశారు. 1957లో మేయర్‌గా ఎన్నికై, స్వాతంత్ర్యానంతర హైద్రాబాద్‌కు మొదటి మేయర్ గా పని చేశారు. 1957లో హైదరాబాద్ నాలుగో మేయర్‌గా ఎన్నికైన తర్వాత రాబోయే 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నగరాభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేసిన దీర్ఘ దృష్టి ఆయనది.1950లో కొత్తగా హై దరాబాద్ మున్సిపల్ చట్టాన్ని రూపొందించడంలో కృష్ణస్వామి కీలక పాత్ర పోషించారు. 1957లో ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ సభ్యుడిగా కూడా ఆయన పనిచేశారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొంది, స్వయంగా 'చంద్రకాంత ప్రెస్'ను నెలకొల్పి, 'దక్కన్ స్టార్' అనే ఆంగ్ల వార పత్రికను స్థాపిం చడమే గాకుండా సమర్థ స్వీయ సంపాదకత్వంలలో నడిపించారు. కొద్ది కాంలోనే దక్షిణ భారత ప్రెస్ లల్లో ప్రముఖ ప్రెస్‌గా పేరు సంపా దించింది. అయన 'సంపాద కత్వంలో వెలువడిన 'దక్కన్ స్టార్', ఆర్య సమాజ్ పత్రిక 'మసావత్', 'న్యూ ఎరా' పత్రికు కూడా చంద్ర కాంత ప్రెస్‌లోనే ముద్రించే బాధ్యత తీసుకున్నారు. 1939లో 'మసా వత్' అనే ఉర్దూ వార పత్రికకు కూడా సంపాదకులుగా ఉన్నారు.హైద్రాబాద్‌లో మత సామరస్యం కాపాడడానికి ఆయన చేసిన కృషి కి, నాటి ముస్లిం నేతలు కృష్ణ స్వామిని 'ఎంబడిమెంట్ ఆఫ్ సెక్యురిజం' అని కొనియాడే వారు.కె.కృష్ణస్వామి, ఆర్.కేశమ్ సంయుక్త కృషితో 30.9.1922న 'ముదిరాజ్ (ముక్తరాజ) మహా సంఘము, దక్షిణ హైద్రాబాద్' అనే పేరుతో ముదిరాజ్ సంఘం స్థాపించ బడగా, 1941లో తుల్జా భవన్‌లో జరిగిన ముదిరాజ్ మహా సమ్మేళనంలో కె.కృష్ణస్వామి ముది రాజ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకో బడ్డారు. అప్పటి నుండి 1961 వరకు నిర్విరామంగా ఈ సంఘానికి అధ్యక్షులుగా పని చేశారు. 1954లో కృష్ణస్వామి అఖిల భారత ముది రాజ్ మహాసభకు అధ్యక్షునిగా ఎన్నుకో బడ్డారు. దీని తర్వాతనే ముదిరాజ్ సంఘం 'ముదిరాజ్ మహాసభ'గా మార్చ బడినట్లు చెపుతారు. సంపాదనపై ఆశ లేక, ప్రజాసేవే పరమార్థంగా, ఉన్న ఇల్లును కూడా అమ్ముకొని, ప్రజా జీవితంలో మచ్చ లేని జీవితం గడిపారు. హైద్రాబాద్ నగర నిర్మాణ చరిత్ర, గోవా రాష్ట్ర స్వాతంత్ర్య ఉద్యమం, ముది రాజు జాతి చరిత్ర, హైద్రాబాద్ రాష్ట్ర 30 సంవత్సరా రాజకీయ పోరాటం, హైద్రాబాద్ మున్సిపల్ పరిపాన వ్యవస్థ చరిత్ర (1280 ఫసలి / క్రీ.శ. 1871 నుండి), నవాబ్ దీన్ దయాల్ జంగ్ బహదూర్ జీవిత చరిత్ర, పిక్టోరి యల్ హైద్రాబాద్ (హైద్రాబాద్ రాజవంశ, నవాబు, జాగిర్దారు చరిత్ర) తదితరాలను వివిధ భాషల్లో రాశారు. ఆయన రాసిన చరిత్ర గ్రంథాల్లో ఒక్కొక్కటి ఒక్కో పిహెచ్.డి.పట్టా పొందే అర్హత కలిగి ఉన్నాయి. ఆయన పట్టా లేని పరిశోధకునిగా మిగిలి పోయారు..


## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# చిలుకమ్మ తెలివి



ఒక ఊరు చివర పర్వతమైన అడవి ఉండేది.ఆ అడవిలో ఒక బోయవాడు ఉండేవాడు.అతను అడవిలో చిలుకలని పట్టి నగర వాసులకు అమ్ముతుండేవాడు.ఇల తన జీవితాన్ని గడిపేవాడు. చిలుకలు చక్కని ఆకుపచ్చ రంగుతోను, ఎర్రని ముక్కుతోను, అందంగా ఉంటాయి.పైగా మనం నేర్పితే అవి చిన్న-చిన్న పలుకులు పలుకుతాయి కూడా.అందుచేత బోయవాడి చిలుకల వ్యాపారం చక్కగా సాగుతూ ఉండేది.ఒకసారి బోయవాడి వలలో ఒక తెలివైన చిలుక చిక్కుకుంది. దానికి అడవిని విడిచి వెళ్ళడం ఎంత మాత్రమూ యిష్టం లేదు.చక్కని అడవి నుంచి యిరుకయిన పంజరంలోకి వెళ్ళడమంటే బంది ఖానాయే కదా అని అనుకుంది చిలుక.ఆపద నుంచి తప్పించుకునేందుకు ఉపాయం ఆలోచించింది. బోయవాడు తనకి పెట్టిన ఆహారాన్ని కానీ, నీటిని కానీ అది ముట్టుకోలేదు.అందువలన "దీనికేదో జబ్బు వచ్చినట్లు ఉన్నది". తగ్గిన తర్వాత అమ్మేదాంలే అని బోయవాడు అనుకున్నాడు.రోజులు గడిచినా అది ఆహారంకానీ,నీరుకానీ ముట్టు కోవడం మానెయ్యడంతో చిక్కిశల్యమయింది. దాని అవతారం చూసి ఎవరూ కొనడానికి ముందుకురాలేదు.అప్పుడు బోయవాడు దానిని పంజరం నుంచి బయటకు తీసి,దాని సంగతేమిటో పరిశీలిద్దామని మోచేతి మీద బోయవాడు కూర్చోబెట్టుకునే సరికి చిలుక తన తెలివిని ప్రదర్శించి "తుర్రుమని" పారిపోయింది. నీతి:"ప్రమాదంలో ఉన్నప్పుడు చాకచక్యంగా బయటపడడం నేర్చుకోవాలి".

**-ఇరుకుల హేమ, తొమ్మిదవ తరగతి**
**సిరిసనగండ్ల,సిద్దిపేట జిల్లా**

# ముగింపుదశకు లోకేశ్ పాదయాత్ర

- పోల్లపల్లిలో ముగింపు సభకు భారీ ఏర్పాట్లు
- టిడిపి కార్యకర్తల సమక్షంలో బహిరంగ సభ



**విశాఖపట్నం,డిసెంబర్18 :** లోకేశ్ పాదయాత్ర ముగింపుదశకు చేరుకుంది. భారీ ఎత్తున ముగింపు సభను ఏర్పాటు చేసేందుకు టిడిపి శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి. చంద్రబాబు గతంలో చేపట్టిన..వస్తున్న మీకోసం పాదయాత్ర ముగిసిన చోటే యవగళం పాదయాత్ర కూడా ముగుస్తుంది. బుధవారం విజయనగరం జిల్లా పోల్లపల్లిలో విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. సీఎం జగన్ పాలనలో బాధితులుగా మారిన రాష్ట్ర ప్రజలకు తానున్నానన్న భరోసా కల్పించేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది. ప్రజాగళమై సాగిన ఈ యాత్ర.. ఈ ఏడాది జనవరి 27న కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాల వద్ద ప్రారంభమై..ప్రజా చైతన్యమే ధ్యేయంగా ముందుకు సాగింది. 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీ లు, 2,028 గ్రామాల మీదగా పాదయాత్ర కొనసాగింది. 226 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర యవగళం పాదయాత్ర సాగింది. ఈ ఏడాది జనవరి 27వ తేదీన కుప్పం శ్రీ వరదరాజుస్వామి పాదాల చెంత వద్ద లోకేష్ పాదయాత్ర ప్రారంభమైంది. అనివార్యమైన సందర్భాల్లో మినహా యవగళం పాదయాత్రకు ఏనాడూ విరామం ప్రకటించలేదు. సెప్టెంబర్ 9న చంద్రబాబు అరెస్టుతో పోదలాడ వద్ద పాదయాత్రకు 79 రోజుల పాటు తాత్కాలిక విరామం ఇచ్చారు. ప్రతి జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చింది. పాదయాత్రలో లోకేష్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం జీవో నంబర్ 1 సాకుతో లోకేష్ ప్రచార రథం నిలబడ్డ స్టూల్ వరకు లాగేసి గొంతు నొక్కే ప్రయత్నం చేసింది. యువగళం వాలంటీర్లు 40 మందిపై కేసు నమోదు చేయడంతో జైలుకు వెళ్లారు. ప్రతి వంద కిలోమీటర్లకు ఒక హామీల తో కూడిన శిలాఫలకం ఏర్పాటు చేశారు. 97 అసెంబ్లీ నియోజకవర్గంల్లో 70 చోట్ల లోకేష్ బహిరంగ సభలు నిర్వహించారు. దాదాపు మూడున్నర లక్షల మందికిపైగా అభిమానులతో లోకేష్ సెల్ఫీ దిగారు. ఒకేరోజు 2500 మందితో సెల్ఫీలు దిగిన కారణంగా తీవ్రమైన చెయ్యి నొప్పితో బాధప డ్డారు. పెనమలూరు నియోజక వర్గంలో 13 గంటలపాటు ఏకధాటిగా లోకేష్ పాదయాత్ర కొనసాగింది. అడుగడుగునా అభద్రతాభావం, నిరాశానిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు తానున్నానన్న ధైర్యం ఇచ్చారు. మొత్తంగా ఈ కాలంలో 70 బహిరంగసభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, ఎనిమిది రచ్చబండలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలనుంచి రాతపూర్వకంగా 4,353 వినతిపత్రాలు అందు కున్నారు. వివిధ సామాజికవర్గాలు, వృత్తులవారు నేరుగా లోకేశ్‌ను కలుసుకుని కష్టాలు చెప్పుకున్నారు. సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మంది ప్రజలతో ఆయన మమేకమయ్యారు. పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలోని 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయదుందుభి మోగించడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. గతంలో ఏ పార్టీ నాయకుడూ చేయని విధంగా రాయలసీమలోనే లోకేశ్ సుదీర్ఘ పాదయాత్ర చేశారు. ఏకంగా 124 రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,587 కిలోమీటర్లు నడిచారు. రాయలసీమ వాసులు బ్రహ్మరథం పట్టారు. ఉభయ గోదావరి జిల్లాల్లో సాగిన పాదయాత్రకు ప్రజలు వెల్లువలా తరలివచ్చారు. 17 నియోజకవర్గాల పరిధిలో 23 రోజులపాటు సాగిన యాత్ర జనజాతరను తలపించింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో 11 రోజులపాటు 225.5 కిలోమీటర్లు సాగగా.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాల్లో 12 రోజుల పాటు 178.5 కిలోమీటర్లు సాగింది. ఉత్తరాంధ్రలోనూ పాదయాత్రకు ఊహించని స్పందన లభించింది. నిజానికి ఈ యాత్రను శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు నిర్వహించి, అక్కడ ముగింపు సభ ఏర్పాటుచేయాలని భావించారు.

# ప్రజల మనోభావాలను అంచనా వేయలేని ప్రసార-ప్రచార మాధ్యమాలు

## ప్రజాస్వామ్యంలో హక్కులు వేరు - ఎన్నికలు వేరు ?



సిహెచ్ వ ప్రభాకర్ రావు సీయర్ జర్నలిస్ట్, 9391533339

దేశ రాజకీయాలలో ఈ రోజుల్లో సామాజిక మాధ్యమాల పాత్ర గణనీయంగా పెరిగింది. ప్రధాన ప్రచార సాధనాలలో రాజకీయ పార్టీల ఆధిపత్యం, ముఖ్యంగా అధికారంలోని రాజకీయ పార్టీకి మద్దతుగా ప్రచారం చేస్తున్నాయనే ఆరోపణల నేపథ్యంలో సామాన్యుల మాట, ఆకాంక్షలు, సమస్యలు సమాజానికి తెలుపుకోవడా నికి సామాజిక మాధ్యమాలే ప్రధాన మార్గాలుగా మారాయి. సామాజిక మాధ్యమాలను నమ్ముకొనే ప్రతిపక్షాలు తమ ప్రచారాన్ని చేసుకొంటు న్నాయి. గత రెండు మూడు నెలలలో సామాజక మాధ్యమాల లో జరిగిన ప్రజౌచారంలో ఎవరు ఎలా లాభపడ్డారో పరిశీలిద్దాం. ఎన్నికల్లో ప్రజల మానవభావాలను పసిగట్టడంలో చాలా చోట్ల ప్రసార మాధ్యమాలు విఫలం అయ్యాయనే చెప్పవ చ్చు. ప్రజలు తమకు పౌరహక్కులు, ప్రజా స్వామ్యం కావాలనూతవ్వనే, ఎన్నికల్లో నిరకుశ విధానాలను ప్రోత్సాహించే పార్టీలకే మద్దతు ఇవ్వడంలో ఉన్న అంతరార్తాన్ని, ప్రచార మాధ్యమాలే కాదు, ప్రజాస్వామ్యవాదులు కూడా గ్రహించలేక పోతున్నారు. దేశ రాజకీయాలు ఇప్పుడే కాదు గతంలో కూడా ఉత్తర, దక్షిణాలుగా విడిపోయాయి. సంస్కృతి, సాంప్రదాయాల విషయంలో కూడా దక్షిణ, ఉత్తర భారత దేశాల ప్రజలలో ఎన్నో తేడాలు, వ్యత్యాసాలు కనబడుతాయి. ప్రజల ఆలోచన లలో, వ్యవహారాలలో స్పష్టంగా కనబడే వ్యత్యాసాలు, రాజకీయాలలో కూడా కనబడుతున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. గతంలో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ తరువాత ఉత్తర భారతంలో వదీపోయినా, ఆమెకు దక్షిణ భారత దేశ ప్రజలు మద్దతు ప్రకటించారు. అలాగే ఉత్తర భారతంలో జనసంఘ్, ఇప్పటి బిజేపి రాజకీయాలకు, హిందుత్వ వాదానికి హిందీ భాషా రాష్ట్రాలలో లాభిం చిన రీతిలో, దక్షిణ భారతంలో భూమిక దొరకలేదు. ఇప్పటికీ ఈ తేడాలు ఇలాగే కొనసాగుతున్నట్లు కనబడుతున్నాయి. ఇటీవలే పూర్తయిన ఐదు రాష్ట్రాల ఎన్నికలలో దక్షిణాన తెలంగాణ కాంగ్రెస్ ను గెలిపించగా, ఈశాన్య భారతంలోని మిజోరాం స్థానిక జ్వరం ప్రజా ఫ్రంట్ కు పట్టం కట్టింది. హిందీ బెల్ట్ లోని మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల లో బిజేపి భారీ మెజారిటీతో గెలిచింది. ఎన్నికలకు ముందు వరకు బిజేపి అనుకూల మీడియా తప్ప అన్నీ మాధ్యమాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే చెప్పాయి. రాజస్తాన్ లో సాంప్రదాయకంగా, ఒకసారి గెలిచిన పార్టీ మరో సారి గెలవధని, బిజేపి గెలుస్తుందని చెప్పిన వారు ఉన్నారు. ఉత్తరభారతంలోని యూట్యూబ్ ఛానళ్ళు, సీనియర్ పాత్రికేయు లు చాలా మంది కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఊహిస్తూ, అనేక కథనాలను ప్రసారం చేశారు, ప్రచురించారు. అదే తెలంగాణలో ఇలాంటి అనేక ఛానళ్ళు, పాత్రికేయులు కాంగ్రెస్ విజయాన్ని పసిగట్టారు. తెలంగాణలో వీరి అంచనా నిజమైనా, ఉత్తరభారతంలోని పాత్రికేయుల అంచనాలు తారుమారయ్యాయి. ఎంతో అనుభవం ఉన్న పాత్రికేయులు, ఈ మూడు రాష్ట్రాలలో విస్తృతంగా పర్యటించి అనేక కథనాలు వెల్లడించారు. కానీ వారు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారా, లేక కాంగ్రెస్ పార్టీ ఉత్తర హిందీ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగు ణంగా వ్యవహరిస్తూ, అక్కాడి ఎన్నికల్లో వారి వోట్లను పొందడంలో విఫలం అయ్యారా అనే దానికి పూర్తి సమాధానం చెప్పేవారు లేరు. కానీ ఎవరి సమాధానాలు వారి దగ్గర ఉన్నాయి. హిందీ భాషా ప్రాంతాలలో ప్రముఖమైన యూట్యూబ్ ఛానళ్ళుపి. 4 పి.ఎం., సత్య హింది, నాకింగ్ న్యూస్, ఉల్టా చష్మా, ఎ.ఎ.ఎ చానల్, ఆర్టికల్ 14 ఇండియా, డీబీ చానల్, దేశ నీతి, లోక్ హిత, న్యూస్ క్లిక్, పబ్లిక్ ఇండియా లాంటి అనేక ఛానళ్లలోని విశేష అనుభవం ఉన్న పాత్రికేయుల అంచనాలు అన్నీ తారుమారయ్యాయి. ఛానళ్లలో అజిత్ అంజూమ్, ఆనంద వర్ధన్, అశో క్ వానకడే, దీపక్ శర్మ, నవీన్ కుమార్, గిరిజేష్ శర్మ, అభిసార శర్మ, ప్రజ్ఞ మిశ్రా లాంటి అనేక మంది గతంలో దేశంలోని అన్నీ ప్రముఖ టివి ఛానళ్లలో పనిచేసినవారే కావడం విశేషం. వీరంతా గత రెండు మూడు సంవత్సరాలుగా అధికార పక్షం చేశస్తున్న అన్నీ ప్రజా వ్యతిరేక పనులను విమర్శిస్తూనే ఉన్నారు. పౌర హక్కులు, మానవ హక్కుల విషయంలో బిజేపి ప్రభుత్వం చేస్తున్న అణచివే స్తున్న తీరును ఎండగట్టిన వీరి అంచనా లు ఎన్నికలలో తలకిందులు అవుతున్నాయి. గతంలో ఉత్తర ప్రదేశ్ ఎన్నికల సమయంలో కూడా వీరి అంచనాలు, కథనాలు అన్నీ తిరగబడ్డాయని గ్రహించాలి.కానీ తెలంగాణలోని తొలివేలుగు, క్యూ న్యూస్, కాళోజీ టివి, వైల్డ్ వోల్ఫ్ న్యూస్, మహీపాల యాదవ్ చానల్, వి ఆర్ టివి, మనం లాంటి అనేక తెలుగు యూట్యూబ్ ఛానళ్ళు భారతీయ రాష్ట్ర సమితి ఓటమిని కోరుకొన్నాయో, అంచనా వేసాయో కానీ అదే నిజం



అయింది. ఎప్పటి లానే ప్రధాన మీడియా అధికారంలో ఉన్న భారతీయ రాష్ట్ర సమితి గెలుస్తుందని, కాంగ్రెస్ లోని అనైక్యత, మూఠాలను, వారిలోని విభేధాలను ప్రధానంగా విశలేస్తూ, అనేక కథనాలను ప్రసారం చేసింది. కానీ ఇక్కడ ప్రధాన మీడియా అంచనాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ విజయం సాధించింది. గత ఉత్తరప్రదేశ్, అస్సాం ఎన్నికలను, మొన్నటి సెమీ ఫైనల్ గా భావించిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రధాన మీడియా అంచనాలు, సామాజిక మాధ్యమాల ఆలోచనలకు ఉత్తర, భారత దేశ రాష్ట్రాల ప్రజల ఆలోచనలు పపూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఎంత అనుభవం ఉన్న పాత్రికేయులు అయినా, ఎంత చిన్నవారైనా, కొత్తవారైనా ప్రజలలో ఉండి, వారి భావాలను గ్రహించ గలిగితేనే నిజాలను తెలుసుకోగలుగుతారనే విషయం స్పష్టరామ్ ఐనలటుగా భావించాలి. అనేక మంది పాత్రికేయులు వివిధ కారణాల వల్ల తాము పనిచేసిన ప్రధాన మీడియాను వదిలి స్వంత యూట్యూబ్ ఛానళ్ళు ప్రారంభించిన తరువాత ప్రజల వైపుగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ వీరి దృక్పథంలో ప్రజల అసలు మనసును గ్రహించడంలో లోపం ఉందని అనుకోవ చేమో. అందుకే ఎన్నికల్లో వీరి అంచనాలు తలకిందులు అవుతున్నాయి. ప్రజల ఆలోచనలను, మానవ భావాలను గ్రహించగల నిజాయితీగల పాత్రికేయుల అవసరం ఈ సమాజానికి ఎంతో అవసరం. రాజకీయ పారటరీలు వస్తాయి పోతాయి. కానీ ప్రజలు, పాత్రికేయులు శాశ్వతం అన్న విషయాన్ని మారిచిపోకూడదు.

prajamantalau daily pages (19-12)_times of varha main (13-2).qxd 12/19/2023 2:48 AM Page 4



## ప్రభుత్వ విప్ అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు



వెల్గటూర్ డిసెంబర్ 18 (ప్రజామంటలు): ఇటీవలే తెలంగాణ ప్రభుత్వ విప్ గా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వెల్గటూర్ మండల పాత్రికేయులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్గటూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పాత్రికేయులు ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురి నివాసంలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, పాత్రికేయుల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల పాత్రికేయులు వైద్య వెంకటేష్,తిప్పర్తి చంద్రమౌళి పురుషోత్తం నారాయణ స్వామి గాలిపెల్లి నరేష్ కర్నాల నాగరాజు, రాపాక మహేందర్, బందెల నరేష్, శ్రీనివాస్ సిరంగి లక్ష్మణ్ కుమార్, గుంత సంతోష్, నరెందుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ కార్మికులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సంఘీభావం



జగిత్యాల డిసెంబర్ 18 (ప్రజామంటలు): డీజిల్ ఆటో యూనియన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్ డి ఓ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టగా ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఆటో యూనియన్ కార్మికులకు సంఘీ భావం తెలిపి, ఆటో కార్మికులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆరుముల్ల శ్రీనివాస్, ఆటో కార్మికులు తదితరులు

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



భూపాలపల్లి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (ప్రజామంటలు): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 41 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# రవాణా శాఖ, బీసీ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ బాధ్యతల స్వీకరణ

### అధిష్టానం ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా, న్యాయబద్ధంగా నిర్వహిస్తా

### నియోజకవర్గ ప్రజలకు సేవచేస్తా

### హుస్నాబాద్ నుండి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు





హుస్నాబాద్ డిసెంబర్ 18 (ప్రజామంటలు): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులుగా పొన్నం ప్రభాకర్ సోమవారం సచివాలయంలో బాధ్యతలు చేపట్టారు. మొదటగా మంత్రి తన ఛాంబర్ లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు మంత్రి పొన్నం కు ఆశీర్వచనాలు అందించారు. మంత్రి పొన్నం మొదటగా ఆర్టీసీ ఫైల్ పై రూ. 375 కోట్ల నిధులు విడుదల చేస్తూ మొదటి సంతకం చేశారు. మంత్రి తో రవాణా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణీ ప్రసాద్ సంతకం చేయించారు. ఆర్టీసి కి మూడవ త్రైమాసిక బడ్జెట్ కింద పలు రాయితీలకై రూ. 375 కోట్ల నిధులు మంత్రి పొన్నం విడుదల చేశారు. అలాగే కరోనా సమయంలో మృతి చెందిన రవాణా శాఖ ఉద్యోగి పండు బాబు కుటుంబానికి రూ 1 లక్ష పరిహారం కు సంబంధించిన ఫైల్ పై మంత్రి సంతకం చేశారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ తో పాటుగా ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ ఉన్నారు. మంత్రి పొన్నం ను మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకట స్వామి, కవంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మాజీ ఎంపీలు మదియాష్కి మైనంపల్లి హనుమంతరావు, బలరాం నాయక్ అంజన్ కుమార్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, పిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎసిసి సెక్రటరీలు రోహిత్ చౌదరి, విష్ణునాథ్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం నన్ను నమ్మి ఇచ్చిన బాధ్యతను, సమర్థవంతంగా, న్యాయబద్ధంగా నిర్వహిస్తానన్నారు. బీసీ సంక్షేమ శాఖలో కాని, రవాణా శాఖలో కాని అధికారులు తమ సొంత ప్రయోజనాల కోసం పైరవీలు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు సమన్యాయం చేసి నా శాఖను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన అధికారులతో కాంగ్రెస్ శ్రేణులతో అన్నారు. ఆయన పదవీ బాధ్యత స్వీకరణ మహోత్సవానికి హుస్నాబాద్ నియోజకవర్గం నుండి పలు మండలాల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, పాత్రికేయులు సచివాలయానికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆక్సఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా తానా 'అమ్మ, నాన్న, గురువు' పద్యార్చన



చిగురుమామిడి డిసెంబర్ 18 (ప్రజామంటలు): ఇందుర్తిలో గల ఆక్సఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన ఘనంగా జరిగింది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా మరియు 100 దేశాల్లో ఉన్న వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో వందే విశ్వమాతరమ్ పేరుతో చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్ర లో భాగంగా తానా అమ్మ, నాన్న, గురువు శతక పద్యార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది అని తానా అధ్యక్షులు నిరంజన్, శృంగవరపు తానా పూర్వ అధ్యక్షులు జయ శేఖర్ తాళ్ళూరి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. దీనిలో భాగంగా ఆక్సఫర్డ్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులం చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ శతకం, నాన్న శతకం, గురువు శతకాల లోని పద్యాలను కంఠస్థం చేసి 75 మంది సామూహిక గానం చేశారు. ప్రధానోపాధ్యాయులు అప్పాల సమ్మయ్య మరియు కరస్పాండెంట్ కూన సంపత్ లు మాట్లాడుతూ విద్యార్థులకు పెద్దల పట్ల గౌరవం పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇట్టి మహోన్నత కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందె రూప, ఆసర శైలజ, స్వాగతిక, మైఖేల్, కల్వల రాజశేఖర్ రెడ్డి, మంజుల, సమత, సావిత్రి, సంధ్య, రమ్య పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణలు





చిగురుమామిడి డిసెంబర్ 18 (ప్రజామంటలు): జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఇందుర్తి కి అమెరికన్ తెలుగు అసోసియేషన్ సభ్యులు స్వరూప, కాశి విశ్వనాథ్ రెడ్డిలు స్టేజికి రేకుల షెడ్డు, విద్యార్థుం దరికీ స్కూల్ బ్యాగులు, వాటర్ ప్యూరిపికేషన్, ఒక కంప్యూటర్, ఉమ దేవి స్టేజీ కర్టెన్ మరియు ఫ్లోర్ కార్పెట్స్ లను సమకూర్చడం జరిగినది. అలాగే రంగారెడ్డి రూ. 5000 గేమ్స్ పరికరాలు సమ కూర్చడం జరిగింది. అలాగే గంగిషెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ జ్ఞాపకార్తము వారి కుమారుడు గంగిషెట్టి జగదీశ్వర్ టీచర్ 10 వ తరగతి విద్యర్తులకు పరీక్షల ప్యాడులు మరియు తాటిపల్లి ఈశ్వరయ్య రిటైర్డ్ (ఆర్డిఓ) భారత రాజ్యాంగం పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రద, సర్పంచ్ స్వరూప, యంపిటిసిలు స్వప్న, చంద్రకళ, ఉప సర్పంచ్ సతీష్, పూర్వ విద్యార్థులు సత్యనారాయణ రెడ్డి, పర్శయ్య, ఈశ్వర్, లక్షణా చారి, విద్యకమిటి చెర్మెన్ ఉషమన్ పాషా, ఉపాధ్యాయ బృందం, ప్రతాప రెడ్డి, ఓదెలు కుమార్, సత్తయ్య, పవన్ కుమార్, రఘుపతి రెడ్డి, ఆరిప్ హుషెన్, సవిత, మాధవి, రమాదేవి, రామలింగాచారి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ గెజిటెడ్ అధికారులు



భూపాలపల్లి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (ప్రజామంటలు): భూపాలపల్లి నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన గండ్ర సత్యనారాయణ రావు ను తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శామ్యూల్ అధ్వర్యంలో పలు శాఖలలో పని చేస్తున్న జిల్లా గెజిటెడ్ అధికారులు ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు అధికారుల సేవలు ఎంతో అవసరం అని అధికారులు, ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారంతో రాష్ట్రంలో భూపాలపల్లి నియోజక వర్గాన్ని ముందంజలో నిలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ టి. శైలజ, విజయలక్ష్మి వైస్ ప్రెసిడెంట్ సంజీవరావు, సుధీర్ కుమార్, జాయింట్ సెక్రటరీ వి. శ్రీధర్, డి. సునీత, ఆర్. అవినాష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో వికసిత్ భరత్ సంకల్ప యాత్ర





ఇబ్రహీంపట్నం డిసెంబర్ 18 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండలం భారతదేశంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రజాసంక్షేమ పతకాలు అవగాహన కల్పించడం కోసం ప్రజల భాగస్వామ్యం కల్పించడంలో భాగంగా నరేంద్ర మోడి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భరత్ సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా సోమవారం ఇబ్రహీం పట్నం మండలంలోని ఫకిర్ కోండాపూర్, యామాపూర్, తిమ్మాపూర్ తాండ, తిమ్మాపూర్, గోధూర్ గ్రామాల్లో యాత్ర నిర్వహించారు. దానిలో తిమ్మాపూర్ గ్రామంలో మండలంలోని వివిధ అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు ఇబ్రహీంపట్నం మండల యం.పి. డి.ఓ. కె. ప్రభు వైద్య అధికారి హరిష్ రావు, మండల పంచాయతీ అధికారి డి. కృపాకర్, క్షయవ్యాధి సూపర్ వైజర్ డి. ఆంజనేయులు, విజయ భాస్కర్, హేమలత, ఉషా, సుశీల, శిశు సంక్షేమ శాఖ శోభారాణి, వ్యవసాయ అధికారి రవళి, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొని కేంద్రంలోని నరేంద్ర మోడీ పథకాలు ప్రజలకు వివరించారు. కేంద్రం ప్రభుత్వం పథకంకు అర్హులైన అందరూ లబ్ది పోందాలని తెలి పారు. ఇట్టి కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచి నేరెల్ల హేమలత దేవేందర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, గూడూరి శ్రీకాంత్, భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రాజు, ఉపాధ్యక్షులు ఇల్లెందుల తిరుమల చారి, అప్పిస నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై జనవరిలో భారీ సభ నిర్వహిస్తాం

### అక్రిటేషన్ తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

### డిజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి



హుస్నాబాద్ డిసెంబర్ 18 (ప్రజామంటలు): రాష్ట్రంలో పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు సమస్య పరిష్కారానికి సరైన మార్గం పెంపొందించేందుకు తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నామని అందుకు అనుగుణంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా జర్నలిస్టులందరికీ సమన్యాయం జరగాలన్నదే డెమోక్రసీ జర్నలిస్టు ఫెడరేషన్ ముఖ్య ఉద్దేశమని జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం హైదాబాద్ డిజేఎఫ్ ప్రధాన కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ జర్నలిస్టులు నూతన కమిటీ కలిసి జాతీయ అధ్యక్ష ఉపాధ్యక్షులను శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం హుస్నాబాద్ డివిజన్ నూతన కమిటీ నియామక పత్రాన్ని అందజేశారు. తర్వాత జర్నలిస్టులతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని గత ప్రభుత్వాలు ఏ సమస్యను పట్టించుకోకుండా నియంత పాలనను అవలంబించిందని అలాంటి పరిస్థితి ఈ ప్రభుత్వం కూడా చేస్తే జర్నలిస్టులుగా వారి భవిష్యత్తు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని కాబట్టి మానవతా దృక్పథంతో ఆలోచించి న్యాయపరమైన చట్టపరమైన హక్కులను కాపాడుకోవడానికి జర్నలిస్టులు పనిచేస్తున్నారని వారికి తగిన న్యాయం చేసే విధంగా జాతీయ నాయకత్వం నుండి రాష్ట్ర నాయకత్వం వరకు డిజేఎఫ్ పనిచేస్తుందని వారికి హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎప్పుడైతే సమాజంలో సమర్థవంతంగా పనిచేస్తారో అప్పుడే వారికి సరైన గుర్తింపు లభిస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేఎఫ్ హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు పరకాల వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి లావుడ్య దేవేందర్ నాయక్, ఉపాధ్యక్షులు గొర్ల విజయ్, సంయుక్త కార్యదర్శి ములుగు సతీష్, సలహాదారు బి. రమేష్, మీడియా కన్వీనర్ రమేష్ , మీడియా పిఆర్ఓ అఖిల్, కార్తీక్, చక్రపాణి, సంజీవ్, కడారి బాబు లలో సహా పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



జగిత్యాల అర్బన్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ములాసపు లక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. పాల్గొన్న జెడ్పీటీసీ మహేష్, ఎంపిడిఓ శైలజ రాణి, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సర్పంచులు గంగాధర్, లక్ష్మణ్ రావు, ప్రభాకర్, ఎంపీటీసీ లు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, తదితరులు.



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ యాస్మిన్ భాషా ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛమ్ అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

prajamantalau daily pages (19-12)_times of varha main (13-2).qxd 12/19/2023 2:48 AM Page 5



# ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి దండివారం

**తొలి రోజు పోటెత్తిన భక్తజనం**

**ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణాలు చేస్తున్న భక్తులు**



**గొల్లపల్లి డిసెంబర్ 18 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం మల్లన్నపేట శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు స్వామివారి దండివారం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. దండివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్త జనం పోటెత్తింది భక్తులు స్వామివారిని దర్శించుకుని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతీ ఏటా నిర్వహించే జాతర ఉత్సవాలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏడువారాలపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం అందులో భాగంగా అందులో భాగంగా ఈ ఏడు సైతం జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భక్తులకు కావలసిన అన్ని వసతులను కల్పించారు జాతర ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వివిధ వాహనాల్లో పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా బెల్లంతో వండిన బోనం, నూనె పోయకుండా కూరగాయలతో వండిన శాఖాహారంతో వండినా బోనాలను భక్తులు నెత్తిన ఎత్తుకొని మెడలో మంతిపూల దండలు వేసుకుని ఒగ్గు పూజారుల డమరుకనాథాల నడుమ భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. శివసత్తుల పూనకాలు భక్తుల మల్లన్న నామస్మరణలతో ఆలయ పరిసర ప్రదేశాలు మారు మోగాయి. తమ ఇష్టదైవానికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడిలోని స్వామి వారిని దర్శించుకుని పసుపు, బెల్లం, బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకోగా ఆలయ పూజారులు కొండూరి రాజేందర్ శర్మ, కొండూరి రఘునందన్ శర్మ వేద మంత్రిచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడిలోని స్వామివారిని దర్శించు కునేందుకు ఉదయం నుంచి ఆలయం ఎదుట పెద్ద ఎత్తున బారులు తీరాయి. కొంతమంది భక్తులు తమ చిన్నారులకు పుట్టి వెంట్రుకలు తీయించడం మరికొందరు భక్తులు తమ నిలువెత్తు నల్ల బంగారం (బెల్లం) తులాభారం వేయించి మొక్కులు తీర్చుకున్నారు మరికొందరు భక్తులు తమ కుల దైవానికి ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పట్నాలు వేయించి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సర్పంచ్ సిద్ధంకి మల్లయ్య, ఉపసర్పంచ్ భేర కిషోర్, ఎంపిటిసి గొస్కుల రాజన్న, నాయకులు సిద్ధంకి మల్లయ్య ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. జాతరలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందో బస్తు నిర్వహించారు భక్తుల సౌకర్యర్థం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు స్థానిక ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు వాలంటీర్లుగా భక్తులకు ఉచిత సేవలను అందించారు ,,సుమారు 15 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ప్రత్యేక దర్శనానికి విక్రయించిన టికెట్ల ద్వారా రూ. 74480 ఆదాయం ఆలయానికి సమకూరినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టి కొండూరి శాంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్దంకి మల్లయ్య, ఉపసర్పంచ్ భేర కిషోర్, ఎంపీటీసీ గోస్కుల రాజన్న, నాయకులు సిద్దంకి మల్లారెడ్డి ఆలయ ఈఓ విక్రమ్ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**గొల్లపల్లి డిసెంబర్ 18 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సోమవారం గొల్లపల్లి మండలం కేంద్రములో నల్ల గుట్ట నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గొల్లపల్లి తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు ఆటో కార్మికులతో మాట్లాడుతూ.... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం తాము స్వాగతిస్తున్నామని, ఉచిత ప్రయాణం కారణంగా ఎంతోమంది ఆటో కార్మికులు ఉపాధి కోల్పోవడం జరుగుతుందన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని కోరారు. ఆటో కార్మికులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. గతంలో కరోనా కష్టకాలంలో సైతం ఆటో కార్మిక సోదరులు ప్రజలకు ఎనలేని సేవలను అందించాలని గుర్తు చేశారు. ఆ సమయంలో కరోనా సోకిన వారిని ఆస్పత్రికి తీసుకెళ్లడం, చికిత్స పొందిన తర్వాత తిరిగి వారిని ఇంటికి చేర్చడంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. వారి జీవితాలను సైతం ఫణంగా పెట్టి పని చేసిన అలాంటి ఆటో కార్మికుల ఉపాధి పై ప్రభుత్వం దెబ్బ కొట్టడం సరికాదన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని, ఆటో కార్మికుల జీవితాలకు ప్రభుత్వమే భరోసా కల్పించాలన్నారు. ఆటో కార్మికులకు నెలకు జీవన భృతి కల్పించడంపై ప్రభుత్వం ఆలోచిం చాలన్నారు. ఎంతోమంది ఆటో కార్మికులు తమ ఆటోలను లోన్లపైనే ఉండ్డీ నడుపుకుంటున్నాము ఇప్పుడు ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి ఆటో కార్మికులను పట్టించుకోకపోవడంతో ఆర్థికంగా సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. మా ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చీర్ల గంగయ్య అధ్యక్షులు నల్ల కిరణ్, ఉపాధ్యక్షులు పొన్నం తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఇప్ప గణేష్, దోమల మహేందర్, సిరుకొండ తిరుపతి, బొడుగం గంగాధర, అశోక్, జక్కుల శ్రీనివాస్, గంగాధర్, భద్రి , పెద్దన్న పాల్గొన్నారు.

## పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన వొడితల ప్రణవ్ బాబు



**హుజురాబాద్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో రాష్ట్ర క్యాబినెట్ లో స్థానం సంపాదించుకున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా

సోమవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష



**జగిత్యాల డిసెంబర్ 18 (ప్రజామంటలు):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం రోజున కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజల సమస్యలు తెలుసుకొని సాధ్యాసాధ్యాల మేరకు అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రజావాణి కి వచ్చే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో 17 అర్జీలు పలు సమస్యలపై రావడం జరిగిందని, భూ సమస్యలు, ప్రభుత్వ పనులు, వ్యక్తిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ నెల 21 న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించనున్న సమావేశ మునకు సంబంధించిన విషయాలపై ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకు వివిధ పద్దుల క్రింద మంజూరు అయిన పనులు, కావలసిన నిధులు, పనుల పురోగతీ వంటి వివరాలను అందజేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ధరణీ, ప్రభుత్వ భూములు, కౌలు రైతులు, పరిపాలన అంశాల వివరాలు కూడా సమర్పించాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వసతి సౌకర్యాలు, రబీ, యాసంగి పంటలకు సాగునీరు, మహాలక్ష్మి పథకం అమలు, వంటి వివరాలను సంక్షిప్తంగా సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓ లు నరసింహ మూర్తి, రాజేశ్వర్, మధు, ఎస్.డి.సి. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని నిర్మిద్దాం

**ఓల్డ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ**



**జగిత్యాల డిసెంబర్ 18 (ప్రజామంటలు):** పర్యావరణానికి, జీవకోటి మనగడకు ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ భూతాన్ని తుద ముట్టించాలని ప్లాస్టిక్ రహిత పర్యావరణంలోకి మారేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృషి చేయాలని జగిత్యాల ఓల్డ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డి. చంద్రకళ కోరారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఓల్డ్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు జనపనార సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీసీ ఇంచార్జ్ ఆనంద్ రావు, ఉపాధ్యాయులు దేవయ్య, సూర్య ప్రకాష్, రజిత, పద్మ, విద్య, శ్రీనివాస్, అనిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ సీబీఎస్ఈ పాఠశాలలో 19 వార్షిక క్రీడా పోటీలు






**హనుమకొండ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** గ్రేటర్ వరంగల్ పరిధిలోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలో 19 వ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఫార్మర్ వైస్ ఛాన్సలర్ వనం గోపాల్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డీ ఏఐసీసీ మెంబెర్, ముచ్చ రాజిరెడ్డి లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, పాఠశాల కరెస్పాండెంట్ శ్రీమతి అరుణ రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫార్మర్ వీసీ గోపాల్ రెడ్డి క్రీడా పోటీలను ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.... దైనందిన జీవితంలో క్రీడలనేవి ముఖ్యమైనవి, ఆటల వలన యూనిటీ, క్రమశిక్షణ మరియు మానసిక పరిస్థితి అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.... చదువుతో పాటు ఆటల్లో కూడా మమేకమై రణించ గలిగితే స్పోర్ట్స్ మెన్ గా రణించగలరని అన్నారు. ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.... ఆటల్లో పిల్లలు అందరూ పాల్గొంటారో అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. శారీరక విద్య సాధారణ విద్యలో భాగం అని శారీరక విధ్యా అభివృద్ధి కోసమే పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న పాఠశాల మేనేజ్మెంట్ ను అభినందించారు.

**నిరుపేదలకు ఇళ్ళ స్థలాల కోసం సీపీఎం ఆధ్వర్యంలో**

## జగిత్యాలలో మహిళల ర్యాలీ, ధర్నా, ఆర్డీఓకు వినతిపత్రం



**జగిత్యాల డిసెంబర్ 18 (ప్రజామంటలు):** ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండు చేస్తూ సీపీఎం అధధ్వర్యలో పిలుపునివ్వగా వివిధ ప్రాంతాల నుంచి మహిళలు జగిత్యాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆధార్ కార్డులు, దరఖాస్తులతో జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్నారు. కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్ రోడ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లిన మహి ళలు ధర్నా చేపట్టి అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. మహిళలతో కలిసి సిపిఎం రాష్ట్ర , జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ గ్రామ శివారులోని 220 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, ఇండ్లు లేని నీరు పేదలు అట్టి భూమిలో 100 రోజుల నుండి గుడిసెలు వేసుకుని అక్కడే జీవనం సాగిస్తున్నారని సీపీఎం రాష్ట్ర నాయకులు వెస్లీ, సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన తెలిపారు. అక్కడే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వణుకుతూ బ్రతుకుతున్నారని, ప్రభుత్వం వెంటనే సర్వేలు చేసి ప్రతి ఒక్కరికీ 120 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని సులోచన ప్రభుత్వాన్ని కోరారు. గుడిసెలు వేసేందుకు ప్రోత్సహించిన 7 గురిపై కేసు జగిత్యాల రూరల్ మండళం నర్సింగపూర్ లో గల ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహించిన 7 గురు సీపీఎం నాయకులపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. రమేష్, బాలకృష్ణ, తిరుపతి, సులోచన, శంకర్, అరుణ్, నాగరాజు లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సధాకర్ తెలిపారు.

## వేసెక్టమిపై పురుషులకు అవగాహన



**రాజోలి డిసెంబర్ 18 (ప్రజామంటలు):** గద్వాల్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో పురుషులకు వాసెక్టమి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు ఈ నెల 24 వరకు చేస్తారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్ చెప్పారు. మెడికల్ ఆఫసర్ డాక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో రాజోలి మండల పరిధిలోని అన్నీ గ్రామాలలో ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పురుషులకు వెసెక్టమి గురించి వివరిస్తున్నారు అని ఆయన అన్నారు. పురుషులకు ఎలాంటి కోత, కుట్టు లేని ఆపరేషన్ చేస్తారని ఆయన చెప్పారు. వాసెక్టమి ఆపరేషన్ చాలా సులువైనది, సురక్షితమైనది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్, హెల్త్ సూపర్ వైజర్ హెలెన్, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణకై ఢిల్లీలో తొలి రోజు మౌనదీక్ష



**ఢిల్లీ/జగిత్యాల డిసెంబర్ 18 (ప్రజామంటలు):** ఎస్సి వర్గ్గీకరణ సాధనకై తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం తొలిరోజు మౌనదీక్ష సాగింది. తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి సారథ్యంలో ఢిల్లీ లోని తెలంగాణ భవన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేశారు. మూతుకి నల్ల రిబ్బన్ కట్టుకొని మౌన దీక్ష సాగించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సి వర్గ్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి మాదిగ జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య, నాయకులు చైతన్య, వంశీ, సంపత్, చందు, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికాసిత్ భారత సంకల్పయాత్ర



**జగిత్యాల రూరల్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** ధరూర్ గ్రామంలో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర యొక్క కార్యక్రమము జరిగింది, గ్రామపంచాయతీ నందు వేదికగా ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. వ్యానులో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను యొక్క అమలు ఏ విధంగా జరిగిందో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొని పోషణ అభియాన్ పథకం యొక్క ఉపయోగాలు అందించే సేవలు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే సేవలను అక్కడున్న ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది మరియు పోషణ అభియాన్ పథకం ద్వారా చేసే సామాజిక వేడుకల ద్వారా ప్రజలకు ఏ విధంగా పోష కాహార ఆరోగ్యం గురించి అవగాహన కల్పిస్తున్నారో అందరికి చెప్పడం జరిగింది. గర్భిణీలకు శ్రీమంతాలు,పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన జరిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ.... దేశంలో పోషణ స్థాయిని పెంపొందించడానికి భారత ప్రభుత్వం విశిష్టాత్మకంగా పోషణ అభి అనే పథకం ద్వారా చిన్నారులకు తల్లులకు గర్భవతులకు మహిళలకు పోషకాహారం అందించడంతోపాటు వారిలోని రక్తహీనతను నివారించడానికి ప్రజల్లో చైతన్యం కలిగించే అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మితోపాటు, ధరూర్ గ్రామ సర్పంచ్, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తేజంకు రెడ్డి రూ. 10,000 ల విరాళం



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 18 (ప్రజామంటలు):** మండల పరిధిలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో అల్పాహారం అందివ్వడం కోసం గ్రామానికి చెందిన మామిడి సురేష్ రెడ్డి రూ. 10,000 ల (పది వేల రూపాయలు) చెక్కును కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ చేతుల మీదుగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి కి అందివ్వడం జరిగింది.

1

prajamantalau daily pages (19-12)_times of varha main (13-2).qxd 12/19/2023 2:48 AM Page 6



# రెక్కాడితే గాని డొక్కాడని ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణీ**



**రాయికల్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణీ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో ఆటో కార్మికులతో వారు మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం తాము స్వాగతి స్తున్నామని, ఇదే ఉచిత ప్రయాణం కారణంగా ఎంతోమంది ఆటో కార్మికులు ఉపాధి కోల్పోవడం జరుగుతుందన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని కోరారు. ఆటో కార్మికులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి రవాణా సౌకర్యం కల్పిస్తున్నారని అన్నారు. గతంలో కరోనా కష్టకాలంలో సైతం ఆటో కార్మిక సోదరులు ప్రజలకు ఎనలేని సేవలను అందించాలని గుర్తు చేశారు. ఆ సమయంలో కరోనా సోకిన వారిని ఆస్పత్రికి తీసుకెళ్లడం, చికిత్స పొందిన తర్వాత తిరిగి వారిని ఇంటికి చేర్చడంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. వారి జీవితాలను సైతం ఫణంగా పెట్టి పని చేసిన అలాంటి ఆటో కార్మికుల ఉపాధి పై ప్రభుత్వం దెబ్బ కొట్టడం సరికాదన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని, వారికి న్యాయం జరిగేంతవరకు వారి పక్షాన తాము పోరాటం చేస్తామని తెలిపారు. ఆటో కార్మికుల జీవితాలకు ప్రభుత్వమే భరోసా కల్పించాలన్నారు. ఆటో కార్మికులకు నెలకు జీవన భృతి కల్పించడంపై ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఎంతోమంది ఆటో కార్మికులు తమ ఆటోలను లోన్లపైనే తీసుకొని నడుపుకుంటున్నారని, ఇప్పుడు ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి ఆటో కార్మికులను పట్టించుకోకపోవడంతో ఆర్థికంగా సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉచిత ప్రయాణం అని చెప్పి బస్సులు కూడా పూర్తిగా నిండిపోతున్నాయని, అవసరమైన స్థాయిలో బస్సుల సంఖ్యను పెంచడంతో పాటు మహిళలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దివ్యాంగుల కష్టాలను ప్రభుత్వం మర్చిపోయిందని, వారికి కూడా బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు సైతం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు బిజెపి తరపున పోరాటం చేస్తూనే ఉంటామని, ఆటో కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేణి వేణు, మచ్చ నారాయణ, సామల్ల సతీష్, ఎల్లగౌడ్, తోకల శంకర్ శ్రీగద్దె సుమన్, బూర్ల గోపి, గుడ్ల సాయిరామ్, వాసం లక్ష్మిరాజాం మరియు ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంత మహిమాన్వితుడు దత్తాత్రేయుడు

**డిసెంబర్ 19 నుండి 26 వరకు దత్త నవరాత్రులు**

**(రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494)**



**ధర్మపురి డిసెంబర్ 18 (ప్రజామంటలు):** గోదావరీ తీరస్థ పుణ్యతీర్థమైన ధర్మపురి క్షేత్రంలో దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవ వేడుకల నిర్వహణకై విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. గోదావరి తీరంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో త్రిమూర్తుల స్వరూపుడు, త్రిముఖ దేహుడు, దేవుడు అయిన దత్తాత్రేయ దివ్య మంగళ పాలరాతి విగ్రహం కలిగి మిగుల మనోజ్ఞమయి నదియై ఉంది. కృత, త్రేతాది యుగాల్లో విష్ణుమూర్తి రాక్షస సంహారార్థం భువిపై అవతరిం చారు. అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞాన జ్యోతులను వెలిగించేవాడు గురువు. అలాంటి గురు స్వరూపానికి మూలం దత్తాత్రేయుడు. కలి యుగంలో మానవ జాతికి జ్ఞాన కాంతులను ప్రసరింప జేసేందుకు గురు రూపంలో దత్తాత్రే యుడు అవత రించిన దినమే మార్గశిర పౌర్ణమి అనగా 'దత్త పౌర్ణిమ', అనసూయ, అత్రి మహాముని పుత్రునిగా జన్మించిన దత్తుని అవతారం మహిమాన్వితం. భగవంతుడే తనకు కుమారునిగా రావాలని అత్రి ముని తపమాచరించి, తత్ఫలితంగా భగవంతుని ప్రసన్నం చేసుకోవడం జరిగింది. అదే తరుణంలో అనసూయ పాతివ్రత్య మహాత్యాన్ని లోకానికి చాటడానికి త్రిమూర్తులు భిక్షార్థులై అమె ఆశ్రమానికి విచ్చేస్తారు. వారిని పసి పాపలుగా మార్చి, తన స్తన్యములతో వారి కడుపులను నింపిన పరమ సాధ్వి అనసూయ. మాతృ హృదయానికి సంతసించి, ప్రసన్నులైన ముల్లో కాధి పతులు ఏమి వరం కావాలో కోరుకొమ్మని వరమీయడానికి సంసిద్ధులైన వేళ, త్రిమూర్తుల అంశతో తమకు పుత్రుని ప్రసాదించమని కోరిన అనసూయ కోరిక తీర్చేందుకు త్రిమూర్తుల ఆత్మజుడైన దత్తుడు గురుమూర్తిగా, అవదూతగా అవతరించారు. జన్మ, కర్మ, గుణ, రూప, మాయ, నాశనాలు లేని సర్వాంతర్యామియైన దత్తాత్రేయుని నవరాత్రి ఉత్సవ వేడుకలను క్షేత్రంలో ఏటా సాంప్రదాయ రీతిలో నిర్వహించడం సంప్రదాయంగా వస్తున్నది. ఈనేపథ్యంలో, గోదావరి తీరంలో వెలసి, విదర్భ రాజుకు, దత్తాత్రేయ మహర్షి ధర్మమార్గాన్ని ఉపదేశించిన చారిత్రాత్మక స్థలంగా వాసి కెక్కిన శ్రీ దత్తా త్రేయ దేవాలయంలో ఘనంగా దత్త నవరాత్రి వేడుకలను సప్తమీ యుక్త డిసెంబర్ 19వ తేదీ మంగళ వారం నుండి డిసెంబర్ 26వ తేదీ మంగళ వారం వరకు నిర్వహిస్తున్నారు. దేవాలయ వంశ పారంపర్య అర్చకులు ద్వారం శ్రీపాద్, నిరంజన్, మహేశ్, గురుప్రసాద్ శర్మ, ఆత్రేయ ప్రత్యేక అర్చనలు, పూజాది కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. అలాగే శ్రీరామలింగే శ్వరాలయ ప్రాంగణాన రొట్టె శ్రీనివాస్ దంపతుల ప్రతిష్ఠిత మందిరాన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# పేదల కోసం హెల్త్ క్యాంపుల నిర్వహణ అభినందనీయం

**ఎమ్మెల్యే అహ్మద్ బలాల**

**నిర్వాహకులను స్థానిక ప్రజల కృతజ్ఞతలు**



**సికింద్రాబాద్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. సోమవారం మలక్ పేట సలీమ్ నగర్ లోని సలీమ్ ఖాన్ కమ్యూనిటీ హాల్ లో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్. సహకారంతో జనహిత సేవా ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా అపోలో ఆసుపత్రికి చెందిన డెంటల్, జనరల్ ఫిజీషియన్, ఆప్తామాలజీ, ఈ.ఎన్.టీ. డాక్టర్లు 222 మంది పేషంట్లకు ఆర్.బీ.ఎస్, బీపీ, హెచ్.జీ ఈసీజీ, వైద్య పరీక్షలను చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోహెన్స్, జనహిత, లయన్స్ క్లబ్ సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులను ఇచ్చిన నిర్వాహకులను స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత



**కథలాపూర్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** కథలాపూర్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు ఇంట్లో సోమవారం సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా జరిగిన అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజా కార్యక్రమానికి హాజరై, భక్తులందరికి సుబ్రహ్మణ్య స్వామి షష్టి శుభాకాంక్షలు తెలిపారు,జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల జెడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమ దేవేందర్, మాజీ వైస్ చైర్మన్ నాంపెల్లి లింబాద్రి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. రఫీ, జెల్లా వేణుగోపాల్, కల్లెడ శంకర్, ఏజిబి మహేందర్, సబ్బాని గంగు తదితరులు ఉన్నారు.

# ఘనంగా కే.వీ.ఎస్. రామశర్మ వర్ధంతి వేడుకలు

**గాంధీ ఆసుపత్రి వద్ద అన్నదానం**



**సనత్ నగర్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కోట నీలిమా ఆధ్వర్యంలో సోమవారం గాంధీ ఆసుపత్రి ఎదుట అన్నదానం నిర్వహించారు. వందలాది మంది నిరుపేదలు, రోగుల సహాయకులకు ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించి, నీలిమా తండ్రి కే.వీ.ఎస్. రామశర్మ 15వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. దివంగత కే.వీ.ఎస్. రామశర్మ చేసిన సమాజ సేవ కార్యక్రమాలను ఈసందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఐత చిరంజీవి, నాయకులు రమేశ్, నస్రీన్, శ్యామ్, సతీష్, విశాల్, కృష్ణ, సుధాకర్, పండుగౌడ్, సత్యనారాయణ, నాగలక్ష్మీ, లావా, హరి, సెల్వ చరణ్ పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన 'భర్త ఇంటి ఎదుట పవిత్ర ఆందోళన'

**న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని వెల్లడి**



**సికింద్రాబాద్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాపూజీ నగర్ లో తన భర్త కార్తీక్ చంద్ర ఇంటి ఎదుట రెండో రోజు సోమవారం భార్య పవిత్ర తన ఏడేండ్ల కూతురు హాసిని తో కలసి ఆందోళన నిర్వహించారు. అదనపు వరకట్నంతో పాటు తనను కొడుతూ, హింసిస్తున్నారంటూ పవిత్ర ఆదివారం వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ నగర్ లో భర్త కార్తీక్ ఇంటి వద్ద ఆందోళన నిర్వహించిన సంగతి విదితమే. తాను వస్తున్నానని గ్రహించి, ఇంటి నుంచి తన అత్త,మామ, భర్త, ఆడపడుచులు వారి అమ్మమ్మ వారింటికి పరారీ అయ్యారని పవిత్ర పేర్కొంది. అయితే పోలీసులు తన భర్తను తీసుకురావడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించించి. తన భర్త వచ్చే వరకు ఎన్ని రోజులైన తాను ఇక్కడనే అత్తారింటి ఎదుటే ఉంటానని పవిత్ర పేర్కొంది. తన కూతురు శ్వాస కోశ వ్యాధితో బాదపడుతుందని వాపోయింది. వీలైతే ప్రజాభవన్ వెళ్ళి సీఎం రేవంత్ రెడ్డిని కలసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించి, న్యాయం చేయమని అడుగుతానని చెప్పింది. పూసల కులానికి చెందిన తన మామ ఇంటివారంతా ఎస్సీ కుల సర్టిఫికెట్ అక్రమంగా పొంది ప్రభుత్వ ఉద్యోగాలుచేస్తున్నారని ఆరోపించింది. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. తన భర్త దొంగతనంగా రెండో పెండ్లి చేసుకున్నాడని పేర్కొంది.



**శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో నేడు ఉదయం 8:00 గంటలకు "శ్రీ గురుదత్త పారాయణము" ఆరంభ పూజ, కలశ స్థాపన మరియు "శ్రీగురుచరిత్ర సామూహిక దత్త పారాయణము" కలదు. కావున భక్తులందరూ సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేసి "శ్రీగురు దత్తాత్రేయ" కృపకు పాత్రులు కాగలరని పద్మశాలి సేవా సంఘం, జగిత్యాల కార్యవర్గము ఒక ప్రకటనలో తెలిపారు.**

# గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**వార్డుల్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించాలి**





**కోరుట్ల డిసెంబర్ 18 (ప్రజామంటలు):** "గుడ్ మార్నింగ్ కోరుట్ల" అనే వినూత్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోరుట్ల పట్టణం లోని 20వ వార్డు అయ్యప్ప గుట్టలో పర్యటించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వార్డులోని మంచినీటి, రోడ్డు, డ్రైనేజీ సమస్యలను తెలుసుకొని వెంటనే చర్యలు తీసుకోని సమస్యల సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులోని పలువురికి వైద్య సేవలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, కౌన్సిలర్ గంధం గంగాధర్, పేర్ల సత్యం, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఏఇ లక్ష్మీ సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి సీతక్క



**హుజురాబాద్ డిసెంబర్ 18 (ప్రజా మంటలు):** టిడిపి సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో టిడిపి పార్టీలో గుర్రం వెంకటేశ్వర్లు తో పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుని తన ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులు, కుమారులు గుర్రం కళ్యాణ్, గుర్రం హరిబాబు కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, బాషవేని రాజేష్, నల్లగొని రాకేష్, చల్లూరి విష్ణువర్ధన్, చెంచల మణిదీప్ తదితరులు ఉన్నారు.

# నిరాశ్రయులు, అనాథలకు ఔషధాలు, దుస్తుల పంపిణి



**హైదరాబాద్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** నగరంలో ఫుట్ పాత్ ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతులవారు వివిధ రుగ్మతులతో ఇబ్బంది పడుతున్న వారికీ ఔషధాలు అందించి, దుస్తులు, స్వెటర్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసాము. కొత్త ప్రభుత్వం స్పందించి చొరవ తీసుకోని ప్రత్యకే శాఖను ఏర్పాటు చేసి ఈ అనాధలు, నిరాశ్రయులకు ఆశ్రయం కలిపించి వారిచే చిన్న తరహా కుటీర పరిశ్రమలలో శిక్షణ అందించి నిష్ణాతులుగా తయారు చేసి వాళ్ళతో స్వయం ఉపాధి కేంద్రాలను నెలకొల్పి అనాథలు, నిరాశ్రయులు లేని తెలంగాణ రాష్ట్రంగా మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని సభ్యులు మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రమణ్య స్వామి కళ్యాణం





**కోరుట్ల డిసెంబర్ 18 (ప్రజామంటలు):** సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా కోరుట్ల అపర శబరి మలగా ప్రసిద్ధి గాంచిన కోరుట్ల పట్టణ శివారులోని అయ్యప్ప గుట్ట పై ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రామ కృష్ణ శర్మ వైదిక నిర్వహణ లో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6-00 గంటల నుండి స్వామి మూల విరాట్టుకు ఫల పంచామృతాలతో విశేష అభిషేకం జరిపారు. అనంతరం ఆలయ కళ్యామండపంలో వల్లీ, దేవ సేనా సమేత సుబ్రహ్మణ్య స్వామికి స్వాములు మరియు భక్తులు స్వామి వారికి కల్యాణ మహోత్సవంను కన్నుల పండుగా జరిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిద్రాల నారాయణ, అడహాక్ కమిటీ సభ్యులు బట్టు హరి కృష్ణ, గంద్ర రాజేందర్, అజయేందర్ రావు గడ్డం మధు, అంబటి శ్రీనివాస్, మరియు కన్యాదాతలుగా కంటేశ్వర సేవాసమితి సభ్యులు. భక్తులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (19-12)_times of varha main (13-2).qxd 12/19/2023 2:48 AM Page 7



## తెలంగాణ క్రాస్ కంట్రీ కాంపిటీషన్ 2023

### ఎంపికైన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



**కోరుట్ల డిసెంబర్ 18 (ప్రజామంటలు):** కోరుట్లలో 9వ తెలంగాణ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్-2023 పోటీలను, డిఎస్పి వీ. రవీందర్ రెడ్డి జడ్డ సెక్రటరీ ఏలేటి ముత్తయ్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా 2 కిలోమీటర్ రోడ్డు రన్నింగ్ యందు కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎం. హర్షవర్ధని 9వ తరగతి ద్వితీయ స్థానం, వనజ 8వ తరగతి తృతీయ స్థానం సాధించడం జరిగింది. వీరిని స్కూల్ కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ గుజ్జేటి వెంకటేష్ మరియు పీఈటీ శంకర్ అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్బంగా కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ.... విద్యార్థులు అకాడమిక్స్ తో పాటు క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం గర్వంగా ఉందని క్రీడల వల్ల శారీరక దృఢత్వం ఏర్పడి విద్య లో రానిస్తారని అన్నారు. వీరిలో ఎం. హర్ష వర్ధని (9 వ తరగతి) 23వ స్టేట్ లెవల్ క్రాస్ కంట్రీ కాంపిటీషను కు ఎంపిక కావడం గర్వకారణం అని తెలిపారు.

## కొత్త ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



**కోరుట్ల డిసెంబర్ 18 (ప్రజామంటలు):** కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షనర్స్ సమస్యలు సత్వరం పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని, గత బీ.ఆర్.ఎస్. ప్రభుత్వం వలెనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు 43 శాతం పీఆర్సీ ఇవ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కోరారు. సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం పక్షోత్సావాలు (17 డిసెంబర్ 2023 నుండి 02 జనవరి 2024) సందర్భంగా డిమాండ్ల దినం నిర్వహించారు. ఈ సందర్భంగా శివానందం మాట్లాడుతూ మా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో సమస్యల సాధనకు రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. గత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తమకు అన్ని విధాలా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపు తున్నామని, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తమకు అండగా ఉంటామని నిన్న జరిగిన జాతీయ పెన్షనర్స్ దినోత్సవంలో తెలిపినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. పెన్షనర్లకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత ఉచిత వైద్య సేవలు అందించాలని, ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ జమ చేయాలని, పెన్షన్ కమ్యూటేషన్ కాల పరిమితి 12 ఏళ్లకు పెంచాలని, వైద్య ఖర్చుల బిల్లులు, పెన్షనర్స్ సంబంధించిన బిల్లులు సత్వరం విడుదల చేయాలని, జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని తమ అస్సోసియేషన్ ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్లాల లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్, లక్ష్మీకాంతం, చిలుక గంగారాం, రాజయ్య, తుంబురు స్వామి, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మండల శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనార్టీలు బిఆర్ఎస్ వెంబడే ఉంటారు



**హైదరాబాద్ డిసెంబర్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయినా, తెలంగాణలోని మైనార్టీలు అందరూ కెసిఆర్ నాయకత్వంలో ఉంటూ, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని మైనార్టీ సెల్ నాయకుడు గాయాసవద్దీన్ ప్రకటించారు. తెలంగాణ భవన్లో నిర్వహించిన మైనార్టీ సెల్ నాయకుల సమావేశంలో ప్రసంగించిన గయాసొద్దీన్, రాష్ట్ర అవతరణకు నిరంతర కృషి చేసిన కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి, మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో 16 పార్లమెంట్ స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకొంటుందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ తాత్కాలిక అడ్డంకులను దాటుకొని, మళ్ళీ పార్టీని పూర్వ వైభవానికి తేవడానికి కృషి చేయాలని కోరారు.

## ఆసీస్ దెబ్బకు పాకిస్థాన్ ఘోర పరాజయం

పెర్త్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 487 పరుగులు చేయగా, పాకిస్థాన్ 271 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 5 వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో 449 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ జట్టు కేవలం 89 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఆస్ట్రేలియా జట్టు 360 పరుగుల భారీ విజయాన్ని అందుకుంది. ఆస్ట్రేలియాపై పాకిస్థాన్ ఘోర పరాజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియాకు ప్లస్ పాయింట్ అయింది. ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌కు ముందు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ జట్టు అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు ఘోర పరాజయంతో పాక్ జట్టు రెండో స్థానానికి పడిపోయింది. 2వ స్థానంలో ఉన్న టీమిండియా అగ్రస్థానానికి చేరుకుంది. ప్రస్తుత పాయింట్ల పట్టికలో భారత్ గెలుపు శాతం 66.67% కాగా, పాకిస్థాన్ గెలుపు శాతం కూడా 66.67%. తద్వారా తదుపరి మ్యాచ్‌లో పాక్ జట్టు మళ్లీ అగ్రస్థానానికి చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, మరోసారి ఓటమిపాలైతే.. ఖాతాలో పాయింట్లు మరోసారి తగ్గే అవకాశం ఉంది. దీంతో పాక్ జట్టు రెండో స్థానం నుంచి పడిపోయే ప్రమాదం కూడా ఉంది. అయితే, డిసెంబర్ నెలాఖరులో దక్షిణాఫ్రికాతో టీమిండియా టెస్టు సిరీస్ కూడా ఆడనుంది. తద్వారా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్ ద్వారా పాకిస్థాన్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నప్పటికీ.. టీమ్ ఇండియా మళ్లీ నంబర్ స్థానానికి చేరుకునే అవకాశం ఉంది.

# మిస్టర్ బచ్చన్‌గా రవితేజ

మ్యాజికల్ కాంబో- మాస్ మహారాజా రవితేజ, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో మూవీ అనౌన్స్‌మెంట్ వచ్చిందో.. లేదో, వరసగా అప్‌డేట్స్ వస్తూనే ఉన్నాయి. శనివారం హీరోయిన్‌ని పేరు, ఫస్ట్ లుక్ రివీల్ చేసిన మేకర్స్.. ఆదివారం సినిమాని పూజా కార్యక్రమాలతో ప్రారంభించేశారు. అంతేకాదు, ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ని కూడా మేకర్స్ వదిలారు. మాస్ మహారాజా రవితేజ బిగ్ బి అమితాబ్ బచ్చన్‌కి వీరాభిమాని, హిందీలో అనర్గళంగా మాట్లాడగలరనే విషయం తెలిసిందే. తన కొన్ని సినిమాలలో బిగ్ బిని అనుకరిస్తూ అలరించారు కూడా. ఇప్పుడు హరీష్ శంకర్‌తో రవితేజ చేస్తున్న క్రేజీ ప్రాజెక్ట్‌కు 'మిస్టర్ బచ్చన్' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ పోస్టర్‌లో రవితేజ.. అమితాబ్ బచ్చన్ ఐకానిక్ పోజ్‌ను అనుకరిస్తున్నట్లుగా ప్రజెంట్ చేస్తోంది. ఈ లుక్‌లో రవితేజ పాత స్కూటర్‌పై షేడ్స్‌తో స్టైల్‌గా కూర్చుని కనిపిస్తున్నారు. అతని వెనుక నటరాజ్ థియేటర్, అమితాబ్ బచ్చన్ ఇమేజ్ చూడవచ్చు. అతను సినిమా లవరా సినిమాలో అమితాబ్ బచ్చన్‌కి వీరాభిమానా? 'బిగ్ బి-నామ్ తో సునా హోగా' అనే పాపులర్ డైలాగ్ ఈ సినిమా ట్యాగ్‌లైన్. టైటిల్ పోస్టర్ మాస్, అభిమానులు, అన్ని వర్గాల ప్రేక్షకులను ఖచ్చితంగా మెప్పిస్తుంది. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఆదివారం పలువురు అతిథుల



సమక్షంలో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా ప్రారంభించారు. హీరో రవితేజ, నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్, వివేక్ కూచిభొట్ల, రఘు రామకృష్ణ స్క్రిప్ట్‌ను దర్శకుడు హరీష్ శంకర్‌కి అందజేశారు. రవితేజపై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు కుమార్ మంగత్ పాఠక్ క్లాప్ కొట్టగా, కె రఘు రామకృష్ణం రాజు, టిజి భరత్ కలిసి కెమెరా స్విచాన్ చేశారు. ముహూర్తం షాట్‌కు వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. ముహూర్తం షాట్ కోసం 'మిస్టర్ బచ్చన్... నామ్‌తో సునా హోగా!' డైలాగ్‌ని చెప్పారు రవితేజ. కాగా.. మిక్కీ జె మేయర్ సంగీతం అందించనున్న ఈ చిత్రానికి అయనంక బోస్ సినిమాటోగ్రఫీ, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనింగ్, ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

## రావు రమేశ్ ..మారుతి నగర్ సుబ్రమణ్యం



తెలుగులో వైవిధ్యమైన నటులు ప్రస్తుతం ఎవరైనా వున్నారు అంటే అది ఒక్క రావు రమేష్ మాత్రమే అని చెప్పొచ్చు. కామెడీ, సీరియస్, భావోద్వేగాలు ఎటువంటివైనా తనకి తానే సాటి అనిపించుకున్న రావు రమేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేదు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిభావంతుడైన నటుడు. తండ్రికి తగ్గ తనయుడిగా, తనదైన శైలిలో డైలాగ్ లు చెపుతూ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అందుకనే రావు రమేష్ ఎంపిక చేసుకునే పాత్రలు చూస్తే అవన్నీ ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా అన్నీ వెరైటీగా ఉంటాయి. ఇంకో ఆసక్తికర విషయం ఏంటంటే అతను నటించే సినిమా ఫలితం ఎలా వున్నా రావు రమేష్ పాత్రలు ఎప్పుడూ ఫెయిల్ అవలేదు, అవి ఎప్పుడూ హిట్ అవుతూ వచ్చాయి. అటువంటి నటుడు ఇప్పుడు ఓ సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. టైటిల్ పాత్రలో 'మారుతి నగర్ సుబ్రమణ్యం అనే సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకుందని తెలిసింది. ఇందులో అతను ప్రధాన పాత్రలో కనపడతారని, సినిమా నేపథ్యం అంతా అతని పాత్ర చుట్టూ తిరుగుతూ ఉంటుందని తెలిసింది. అతనికి జోడీగా ఇంద్రజ ఒక కీలక పాత్రలో నటిస్తోంది. 'హ్యాపీ వెడ్డింగ్' ఫేమ్ లక్షణ్ కార్య ఈ చిత్రానికి దర్శకుడు. సినిమా అంతా వినోదాత్మకంగా వుండే ఈ సినిమా మొత్తం చిత్రీకరణ పూర్తి అయిందని చిత్ర నిర్వాహకులు ఒక ప్రకటనలో చెప్పారు. 'రావు రమేష్ గారిని ఇప్పటి వరకు చాలా సినిమాలో వివిధ పాత్రలో చూసిన ప్రేక్షకులకి, ఈ సినిమాలో ఒక వినోదాత్మకమైన పాత్రలో ప్రేక్షకులు మెచ్చే విధంగా కనిపిస్తారు. అన్ని సినిమాల్లో అతని డైలాగులు ఎలా పాపులర్ అయ్యాయో, ఈ సినిమాలో కూడా అతని డైలాగ్స్ బాగా పాపులర్ అవుతాయని అనుకుంటున్నాను. ఇక చిత్రీకరణ పరంగా ఆయన మాకు ఎంతో సహాయం చేశారు. బిజీగా ఉన్నప్పటికీ, మా సినిమాకి ఎక్కువ డేట్స్ కేటాయించి సినిమా పూర్తి కావడానికి ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమాపై, అతను చేస్తున్న పాత్ర మీద ఆయనకు అంత నమ్మకం, ప్రేమ ఉన్నాయి. ఈ సినిమా పూర్తి వినోదాన్ని పండిస్తుంది, ప్రేక్షకులు చాలా బాగా ఎంజాయ్ చేస్తారని దర్శకుడు లక్ష్మణ్ కార్య చెప్పారు.

## 'కీ డివోర్స్ స్టాటిస్టిక్స్' పేరుతో ఇమేజ్ షేర్ చేసిన సమంత

టాలీవుడ్ అగ్ర నటి సమంత అభిమానుల కోసం కుదిరిన ప్రతిసారీ సమయం కేటాయిస్తుంటారు. సోషల్ మీడియా వేదికగా చాటింగ్ చేస్తుంటారు. ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇస్తుంటారు. అప్పుడప్పుడు నెటిజన్లు ఆకతాయి ప్రశ్నలు వేస్తుంటారు. అలాంటి సమయంలో సహనాన్ని కోల్పోతే ధీటుగా సమాధానం ఇస్తారు సామ్. తాజాగా అలాంటి ఘటనే సామ్‌కు ఎదురైంది.. 'మళ్లీ పెళ్లిపై మీరెందుకు ఆలోచించకూడదు?' అని తాజాగా ఓ నెటిజన్ ప్రశ్నించగా ఆమె స్పందించారు. విడాకులకు సంబంధించిన లెక్కల్ని చూపిస్తూ.. ఈ లెక్కల ప్రకారం అది బ్యాడ్ ఇన్వెస్ట్‌మెంట్ అని పేర్కొని దానికి స్మైలీ ఎమోజీ జోడించారు. 'కీ డివోర్స్ స్టాటిస్టిక్స్' పేరుతో సమంత షేర్ చేసిన ఇమేజ్‌లో.. 2023లో.. మొదటి పెళ్లి విడాకులు 50 శాతం ఉండగా, రెండో, మూడోసారి పెళ్లిళ్ల విడాకులు 67 శాతం, 73 శాతంగా ఉంది. స్త్రీ, పురుషుల విషయంలోనూ ఈ రేటింగ్ ఇలానే ఉందట' అని పేర్కొన్నారు. మరో నెటిజన మీరు దేవుడిని నమ్ముతారా? అంటే నమ్ముతానని సమంత చెప్పారు. మనం గురించి మనకు బాగా తెలుసని అనుకుంటాం. అదే సమయంలో కొన్ని సర్‌ప్రైజ్‌లు జరుగుతుంటాయి. దీనిపై మీ అభిప్రాయం ఏంటని అడగగా.. అవును.. కొంత మంచి, కొంత చెడు ఉంటుంది. ఆరెండు ఉంటేనేగా మన జీవితం యునీక్‌గా ముందుకెళ్తుంది' అని చెప్పారు. రానున్న సంవత్సరం ఎలా ఉండాలని కోరుకుంటున్నారు అన్న ప్రశ్నకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

# వేలానికి పూర్తి సన్నద్ధమయిన జట్లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17 వేలం ప్రక్రియ నేడుజరుగుతుంది. దుబాయ్‌లోని కోకాకోలా ఎరీనాలో జరిగే ఈ యాక్షన్‌లో మొత్తం 333 మంది ఆటగాళ్లను వేలం వేయనున్నారు. అయితే వీరిలో 77 మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం దక్కనుంది. వీరిలో కొందరికి మాత్రమే అవకాశం దక్కుతుంది. మొత్తం పది ఐపీఎల్ జట్లు ఈ వేలానికి పూర్తి సన్నద్ధమయ్యాయి. ఐపీఎల్ మినీ వేలానికి కౌంట్‌డౌన్ మొదలైంది. డిసెంబర్ 19న దుబాయ్‌లోని కోకాకోలా ఎరీనాలో మొత్తం 333 మంది ఆటగాళ్లు పాల్గొననున్నారు. అయితే వీరిలో 77 మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం దక్కనుంది. అంటే 10 జట్లలో 77 స్లాట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. తద్వారా 333 మంది ఆటగాళ్లలో కేవలం 77 మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం దక్కనుంది. ఈ వేలంలో చెన్నై మొత్తం ఆరుగురు ఆటగాళ్లను కొనుగోలు చేయగలదు. వీరిలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లు, ముగ్గురు భారత ఆటగాళ్లను ఎంపిక చేసుకోవచ్చు. గుజరాత్ టైటాన్స్ మొత్తం 8 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది. ఇందులో 6 మంది భారతీయ, 2 విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో ఖాళీగా ఉన్న స్లాట్ల సంఖ్య 12. ఈ స్థానాల్లో 8 మంది భార%ం%, 4 విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో 6 ఖాళీలు ఉన్నాయి. ఈ స్లాట్లలో ముగ్గురు భారతీయులు, ముగ్గురు విదేశీ ఆటగాళ్లు కొనుగోలు చేయవచ్చు. ముంబై ఇండియన్స్ జట్టు మొత్తం 8 స్లాట్‌లను కలిగి ఉంది. ఇందులో నలుగురు విదేశీ, నలుగురు భారతీయ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో మొత్తం 6 ఖాళీలు ఉన్నాయి. ఈ స్థానాల్లో నలుగురు భారత ఆటగాళ్లు, ఇద్దరు విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. రాజస్థాన్ జట్టులో ఖాళీగా ఉన్న స్లాట్‌ల సంఖ్య 8. ఇందులో ముగ్గురు విదేశీ ఆటగాళ్లు, ఐదుగురు భారత ఆటగాళ్లను అనుమతించవచ్చు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి 9




స్లాట్‌లు ఉన్నాయి. వీటిలో 4గురు విదేశీ మరియు 5గురు భారతీయ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. పంజాబ్ జట్టులో మొత్తం 8 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ స్లాట్లలో ఇద్దరు విదేశీ, 6గురు భారతీయ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఈసారి మొత్తం 6 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈ ఆరు స్లాట్‌లలో 3గురు విదేశీ, ముగ్గురు భారత ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు.

## హార్దిక్ పాండ్యా పరిపూర్ణమైన కెప్టెన్ కాదు

ఐపీఎల్ 2024కు ముందు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ అభిమానులకు వరుస షాక్స్ ఇస్తోంది. ముందుగా గుజరాత్ టైటాన్స్ సారథిగా ఉన్న హార్దిక్ పాండ్యాను ట్రేడింగ్ ద్వారా తీసుకుని.. ఆపై కెప్టెన్ రోహిత్ శర్మ స్థానంలో అతడిని నియమించింది. దాంతో పాండ్యాను కెప్టెన్‌గా నియమించడం కోసం రోహిత్‌ను తప్పించడం సరికాదని సోషల్ మీడియాలో ఫాన్స్ మండిపడుతున్నారు. ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లో ముంబై ఇండియన్స్‌ను అన్‌ఫాలో అయ్యే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ఈ క్రమంలో హార్దిక్ కెప్టెన్సీపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా సంచలన వ్యాఖ్యలు చేశాడు. హార్దిక్ పాండ్యా పరిపూర్ణమైన కెప్టెన్ కాదు అని పేర్కొన్నాడు. ఆకాశ్‌వాణిలో ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ 'నాకు తెలిసి ముంబై జట్టుకు కెప్టెన్సీ ఇస్తామనే హామీతోనే హార్దిక్ పాండ్యా గుజరాత్ టైటాన్స్ టీంను వీడాడు. ఈ విషయం తప్పకుండా రోహిత్ శర్మకు తెలిసే ఉంటుంది. భవిష్యత్తు ప్రణాళికల గురించి రోహిత్‌తో ముంబై యాజమాన్యం చర్చించి ఉంటుంది. గుజరాత్ కెప్టెన్‌గా హార్దిక్ సక్సెస్ కావడంలో ఆశిష్ నెహ్రా కీలక పాత్ర పోషించాడు. మైదానంలో వారి మధ్య సమన్వయం మనం చాలాసార్లు చూశాం. ఇప్పుడు ముంబై చేయాల్సింది కూడా ఇదే. హార్దిక్‌కు సహకరించాల్సిన బాధ్యత ముంబైపై ఉంది. అప్పుడే మైదానంలో అనుకున్న ఫలితాలు వస్తాయి. ఎందుకంటే హార్దిక్ ఇంకా పరిపూర్ణమైన కెప్టెన్‌గా మారలేదనేది నా అభిప్రాయం' అని అన్నాడు. 'రోహిత్ శర్మ దిగ్గజ క్రికెటర్ మాత్రమే కాదు గొప్ప కెప్టెన్. ఐపీఎల్‌లో 10 ఏళ్లు జట్టును నడిపించి ఐదు టైటిళ్లను అందించాడు. ముంబై జట్టు కోసం చాలా శ్రమించాడు. అయితే ఏదో ఒక దశలో భవిష్యత్తు గురించి ఆలోచించాల్సి ఉంటుంది. గత రెండేళ్లలో ముంబై ప్రదర్శన గొప్పగా లేదు. అందుకే మరొకరికి అవకాశం ఇవ్వాలని యాజమాన్యం భావించి ఉంటుంది. ఇదే సరైన సమయమని హార్దిక్ పాండ్యాను తీసుకొచ్చింది. ఇది కఠిన నిర్ణయమే. అయితే రోహిత్ స్వయంగా కెప్టెన్సీపై నిర్ణయం తీసుకుంటే బాగుండేదని, ఐపీఎల్ 2024లో కనీసం ఒక్క మ్యాచ్‌లోనైనా సారథ్యం వహించేలా చేస్తే బాగుండేదన్న సలహాలు సోషల్ మీడియాలో వస్తున్నాయి. వాటిపై నేను స్పందించను. ఒకటి మాత్రం చెప్పగలను.. వ్యక్తిగతం కంటే జట్టే ముఖ్యం' అని ఆకాశ్ చోప్రా చెప్పుకోచ్చాడు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com